ప్రజాజ్యోతి
నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
శనివారం | 22 | జూన్ | 2024
పేజీలు: 11

# క్రీడా స్ఫూర్తిని చాటాలి

## కుందూరు వెంకటరెడ్డి



హాలియా,జూన్21(ప్రజా జ్యోతి) : క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి అన్నారు.శుక్రవారం అనుముల మండల పరిధిలోని పేరూరు గ్రామంలో సంద్ర సాంబయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీరధారుఢ్యానికి మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని అన్నారు.క్రీడాకారులు క్రీడలను క్రీడా స్ఫూర్తితో ఆడాలని పేర్కొన్నారు. క్రీడల ద్వారా స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని తెలిపారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని చెప్పారు.ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు మజహర్ మోహినుద్దీన్,అనుముల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ,పిఈటి యడవల్లి రాంబాబు,పేరూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రైవేటు పాఠశాలలలో

# వసూళ్ల పర్వం షురూ

## నల్లగొండ జిల్లాలో కార్పొరేట్ స్కూల్‌ల తిష్ట

### లాభాలే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు
### పుట్టగొడుగుల్ల వెలుస్తున్న ప్రైవేటు పాఠశాలలు
### బచ్పన్ స్కూల్లో ఏడాదికి 30 వేల ఫీజు అట



నల్లగొండ జూన్ 21, (ప్రజా జ్యోతి): ప్రైవేటు పాఠశాలలు ఫీజు దోపిడీని ప్రారంభించాయి.విద్యను వ్యాపారంగా చేసుకుంటూ ముందుకు వెళుతున్నాయి. రకరకాల పాఠశాలలు రోజురోజుకు విరుస్తున్నాయి. టెక్నో, ఈ టెక్నో, ఐఐటి, గ్రామర్ వంటి తోకలను తమ పాఠశాలల ముందు తగిలించుకొని ముందుకెళ్తున్నారు.నల్గొండ పట్టణంలో ఎప్పుడూ లేనంతగా ఈసారి పుట్ట గొడుగుల పాఠశాలలు వెలిశాయి. దీనికి తోడు బచ్పన్ పాఠశాలలు అని వెలిశాయి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ఆట పాటలతో విద్యను నేర్పుతారట. ఈ పాఠశాలల్లో సంవత్సరానికి 30 వేల వరకు ఫీజును తల్లిదండ్రుల నుండి వసూలు చేస్తున్నారు. పదవ తరగతి విద్యార్థికి 50 వేల నుండి 60 వేల రూపాయల వరకు వసూలు చేస్తు న్నారు. దీంతోపాటు

..మిగతా 2లో



2

# డి.ఎ.ఓ, హెచ్‌డబ్ల్యూఓ పరీక్షలు సజావుగా నిర్వహించాలి

పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్లు, డిజిటల్ వాచ్,ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతులు లేవు

అదనపు కలెక్టర్ బి.ఎస్.లత

# నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

## జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నెంబర్ ప్లేట్ లు లేని 551 వాహనాలపై కేసులు నమోదు

## జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్



నల్లగొండ జూన్ 21(ప్రజాజ్యోతి): జిల్లాలో వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకుండా నడపవద్దని, ప్రతి రోజూ జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తూ ట్రాపిక్ నిబంధనల విరుద్ధంగా వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేయబడుతాయని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 551 వాహనాలను పట్టుబడి చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో చాలా మంది వాహనదారులు తమ వాహనాలకు నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలపై ప్రయాణిస్తున్నారని ఇకనైనా తమ వాహనాలకు నంబర్ ప్లేట్స్ ప్రభుత్వం నిర్దేశించిన విదంగా ఉండాలని అన్నారు. కొంత మంది నంబర్ ప్లేట్ లేకుండా వాహనాల నడుపుతూ అనేక నేరాలకు, దొంగతనాలకు పాల్పడుతున్నారని అన్నారు. అలాగే ప్రతి వాహనానికి నంబర్ స్పష్టంగా కనిపించే విధంగా నంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోవాలని లేని యెడల %ఖ/సా 80 (సూ%) 177 ఎంవీ ఆక్ట్ క్రింద కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు.



2

# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

డాక్టర్లు, సిబ్బంది ప్రజల కోసం పనిచేయాలి

వారంలో నల్గొండ జిల్లా ప్రధాన ఆస్పత్రిలో మార్పు కనిపించాలి

ఆసుపత్రి ద్వారా సరైన సేవలు అందించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తాం

పనిచేయని వారు స్వచ్ఛందంగా వెళ్లిపోవాలి. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



## ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

**డాక్టర్లు, సిబ్బంది ప్రజల కోసం పనిచేయాలి**

**వారంలో నల్గొండ జిల్లా ప్రధాన ఆస్పత్రిలో మార్పు కనిపించాలి**

**ఆసుపత్రి ద్వారా సరైన సేవలు అందించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తాం**

**పనిచేయని వారు స్వచ్ఛందంగా వెళ్లిపోవాలి**

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

నల్లగొండ జూన్ 21(ప్రజాజ్యోతి): ప్రభుత్వ జీతం పొందుతూ పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి ప్రజల కోసమే పనిచేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వైద్యులు,అధికారులు, హెచ్ఓడీలు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు,కళాశాల ప్రిన్సిపాల్ లతో సమావేశమయ్యారు. తాను జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని సందర్శించడం జరిగిందని, ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి లో అనేక మార్పులు రావాల్సి ఉందని అన్నారు. వారం రోజుల్లో ఆసుపత్రిలోని ఆయా డిపార్ట్మెంట్ల వారిగా సమీక్ష నిర్వహిస్తాను ఇందుకు హెచ్ ఓ డి లు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. అధికారులు, సిబ్బంది, డాక్టర్లు సమయపాలన పాటించాలి. శానిటేషన్ ను మెరుగుపరచాలి. ప్రభుత్వ ఆసుపత్రుల గౌరవాన్ని పెంపొందింపజేయాలి. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిరోజు రెండు గంటలు, తాను ప్రతివారం జిల్లా ఆస్పత్రి పై సమీక్షిస్తాను. ప్రతిరోజు ఒక జిల్లా అధికారి జిల్లా ఆస్పత్రికి వచ్చే ఏర్పాటు చేసి అందరి హాజరును పర్యవేక్షిస్తాం...... తక్షణ సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం....... ముఖ్యంగా తాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాలకు ఎక్కడైనా కొరత ఉన్నట్లయితే వెంటనే ఏర్పాటు చేస్తాం ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచాలి. కిందిస్థాయి సిబ్బంది ప్రవర్తనలో మార్పు రావాలి. రోగులు వారి సహాయకుల నుండి ఎవరైనా డబ్బులు అడిగితే జైలుకు పంపిస్తాను. డ్యూటీ డాక్టర్లు డ్యూటీ టైం లో ఆసుపత్రిలోనే ఉండాలి. హెచ్ ఓ డి ల నియంత్రణలోనే అందరూ పని చేయాలి. జిల్లా ఆస్పత్రిలో అన్ని విభాగాలు, హెచ్ఓడీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం...... జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసే కంట్రోల్ రూమ్ ద్వారా ప్రతిరోజు నిరంతర పరిరక్షణ ఉంటుంది. అత్యవసర మందులను ఏర్పాటు చేస్తాం

ఏటాయిలెట్లలో నిరంతరం నీటి సరఫరా ఉండేలా చూసుకోవాలి. ఎక్కడ చెత్త కనిపించకూడదు. ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలి. వారంలో అన్ని వార్డులలో మరమ్మతులు పూర్తి కావాలి. మున్సిపల్ ద్వారా ప్రతిరోజు ఆసుపత్రిలో చెత్తను తీసివేసే ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతిరోజు తాగునీరు ఆసుపత్రికి వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ శాఖ ద్వారా సక్రమంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలి. శానిటేషన్, భోజనం కాంట్రాక్టర్లు తప్పు చేస్తే జైలుకు పంపిస్తాం.... వచ్చే బుధవారం సమీక్ష నాటికి ఆస్పత్రిలో పూర్తిస్థాయిలో మార్పు కనిపించాలి. ప్రతి ఒక్కరు టీం వర్క్ చేయండి అని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర మాట్లాడారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింట్టిండెంట్ నిత్యానంద్, డిసిహెచ్ఎస్ మాతృ, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రాజకుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళ్యాణ్ చక్రవర్తి ,టి ఎస్ ఎం ఐ డి సి, విద్యుత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఆయా హెచ్ ఓ డి లు, స్టాఫ్ నర్స్, పారామెడికల్ సిబ్బంది తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ప్రైవేటు పాఠశాలలలో వసూళ్ల పర్వం షురూ

మొదటి పేజీ తరువాయి...

అదనంగా స్కూల్ బస్సు ఫీజులు కూడా వసూలు చేస్తున్నారు.

**నల్లగొండలో కార్పొరేట్ స్కూళ్ల తిష్టు**

నల్లగొండ పట్టణంలో ఉన్న పాఠశాలలతో పాటు కార్పొరేట్ పాఠశాలలో కూడా తిష్ట వేశాయి. శ్రీ చైతన్య వంటి విద్యాసంస్థలు ఇక్కడ పాగా వేశాయి. ఆ విద్యా సంస్థలు కూడా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజులను ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. పాఠశాల స్థాయి నుండి ఐఐటి,నీట్ క్లాసులు అని డబ్బులను వసూలు చేస్తున్నారు. విద్యా వ్యవస్థలో ఈ విధంగా డబ్బులు వసూలు చేయడం సరి కాదని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

**లాభార్జన ధ్యేయంగా పనిచేస్తున్న ప్రైవేటు స్కూల్‌లు**

జిల్లాలోని కొన్నిప్రైవేట్ పాఠశాలల్లో కనివిని ఎరగని రీతిలో యజమాన్యాలు అడ్మిషన్లు ,మెయిన్టెనెన్స్, స్పెషల్ ఫీజులు బస్సు చార్జీలు ఇంకా ఇతరత్రాలూ అంటూ ప్రైవేటు స్కూళ్లలో చదివించడానికి వచ్చిన తల్లిదండ్రులను పరేషాన్ అనేవర్షం పరువంలోకి ముంచుతున్నారని సర్వత్ర విమర్శలు గుప్పు మంటున్నాయి. ఈ యొక్క ప్రైవేట్ పాఠశాలలన్నియు (సర్వీస్ మోట్వీ) సేవా దృక్పదముతోకాకుండా వ్యాపారం దిశగా ప్రయాణిస్తూ లాభార్జనే ధ్యేయంగాఎక్కువ శాతం ప్రభుత్వములో భాగస్వాములైనటువంటి రాజకీయ నాయకులకు సంబంధించినవే ఎక్కువ శాతం ఉండటం మూలాన, ఈ యొక్క ప్రైవేటు పాఠశాలలు ఏర్పాటుకు కారణభూతాలవుతున్నవి అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈయొక్క పాఠశాల యాజమాన్యాలు



యూనిఫాం ,పాఠ్య పుస్తకాలు, నోటుబుక్కులు అంటూ తల్లిదండ్రుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని సర్వత్ర చర్చనీయాంశంగా మారిపోయింది .దీంతో పిల్లల తల్లిదండ్రులు తలలు పట్టుకొని ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నట్లు తల్లిదండ్రులు తల్లడిల్లి పోతున్నారు. ఇందులో ఇంకో కోణం దాగి ఉన్నట్లుగా ప్రతి పల్లెకు ప్రతి తండాకు ప్రతి గూడానికి ప్రతి సందు గొందులో సైతం ప్రైవేటు బస్సులు వెళ్లి పిల్లలను ఆకర్షించుకోవడం తల్లిదండ్రులకు మేము తీసుకొని పోయి మేమే తీసుకొని వస్తామని నమ్మబలికి కాలం చెల్లిన బస్సులతో కాలం వెళ్ళబుచుతున్నను సంబంధిత అధికార ఘనం మాత్రము నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే వారికి కూడా ఇందులో ప్రమేయంమున్నట్లుగా కొట్టొచ్చునట్లుగా కనబడుతున్నది అని వారి యొక్క నమ్మకం.. ప్రైవేట్ పాఠశాలల ఏర్పాటుకు కనీస నియమ నిబంధనలను పాటించకుండా, ( అమలు పరచకుండా) భవుల అంతస్తు లలో సైతం ఈ యొక్క ప్రైవేట్ పాఠశాలను నిర్మాణం చేసి పిల్లలకు సరిపడా గాలి వెలుతురు సైతము లేని పరిస్థితులు మరియు వారికి ఆటల పీరియడ్ అనేది ఎలా ఉంటాదో తెలవని పరిస్థితి వారికి గ్రౌండ్ విషయమే పట్టని పరిస్థితిలో ఈ యొక్క ప్రైవేట్ పాఠశాలలను ఏర్పాటు చేసి నడుపుతున్నాను సంబంధిత అధికార ఘనం మాత్రం వారికి వత్తాసు పలికి వారికి ఇందులో ప్రమేయం ఉన్నట్లు కొట్టి వచ్చినట్లుగా కనబడుతున్నది ప్రజలు ఆరోపిస్తున్నారు.దీనికి తోడు చుట్టుపట్టు పరిచయాలు, సోపతుల మూలంగా ఒకరి వెనుక ,ఒకరు ప్రైవేటు పాఠశాలల వైపేమొగ్గు

చూపుతున్న వైనం కొట్టొచ్చినట్టుగా కనబడుతుంది. ప్రైవేట్ పాఠశాలల్లో కనీస సౌకర్యములు కూడా లేకపోయినా ఇష్టానుసారంగా ఫీజుల వసూలు, ఇతరత్రములని తల్లిదండ్రులను పీల్చి పిప్పిచేసి వసూలు చేస్తున్నారు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు., కానీ అందులో పని చేసే ఉపాధ్యాయులకు నిబంధనలకు సరిపడ విద్యార్హతలను చూడకుండా నియమించుకోవడమే కాక వారికి నియమ నిబంధనల ప్రకారం ఇవ్వవలసిన జీతభత్యములను ఇవ్వకుండా తమకు తోచినదేదో ఇస్తూ పబ్బము గడిపేస్తున్నారని సర్వత్ర చర్చనీయాంశముగామారి పోయిందని ప్రజలు మేధావులు చర్చించుకోవడం కనిపిస్తుంది. ఇంక విచిత్రం ఏమిటంటే కొంతమంది ప్రవేటు యాజమాన్యాలు తమ పాఠశాలలకు అనుమతి రాకున్నా కూడా తమ పాఠశాలలో పిల్లలను చేర్చుకోవడం ఇష్టం వచ్చిన రీతిగా ఫీజులు ఇతరత్రములు వసూలు చేసుకోవడం కూడా కొసమెరుపుగా కనిపిస్తుందని కొంతమంది ప్రజలు ఆరోపిస్తున్నారు.

అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకుంటాం జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకుంటాం. ఏ పాఠశాల యజమాన్యం అయినా అధికంగా ఫీజులు తీసుకో నున్నట్లు అయితే తమ దృష్టికి తల్లిదండ్రులు తీసుకొని రావాలి. అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకుంటాము.

# డి.ఏ.ఓ, హెచ్.డబ్ల్యూ.ఓ పరీక్షలు సజావుగా నిర్వహించాలి

**పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్లు,డిజిటల్ వాచ్,ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతులు లేవు.**

**అదనపు కలెక్టర్ బి.ఎస్.లత.**



సూర్యాపేట కలెక్టరేట్,జూన్ 21 (ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట,కోదాడ లో డి.ఏ.ఓ అలాగే హాస్టల్ వెల్ఫేర్ అధికారి పరీక్షలు సజావుగా సమర్థవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టీఎస్పీఎస్సీ ద్వారా నిర్వహించే డి.ఏ.ఓ అలాగే హాస్టల్ వెల్ఫేర్ అధికారి పరీక్షల నిర్వహణ పై డిపార్టుమెంటల్ అధికారులు,చీఫ్ సూపరింటిడెంట్లు,రూట్ అధికారులు,బయో మెట్రిక్ ఇన్విజిలేటర్లు,ఫ్లయింగ్ స్కాడ్స్,ఐడెంటిఫికేషన్ అధికారుల లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదనవు ఎస్.పి నాగేశ్వర రావుతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,జూన్ 24 నుండి 29 తేదీ వరకు కోదాడ,సూర్యాపేట నందు 2780 మంది అభ్యర్థులు ఉదయం,మధ్యాహ్నం పరీక్ష రాయనున్నట్లు తెలిపారు.ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 12:30 వరకు అలాగే మధ్యాహ్నం 2.30 నుండి 5.00 వరకు పరీక్ష నిర్వహణ ఉంటుందని తెలిపారు.అదేవిదంగా డి.ఏ. ఓ పరీక్ష తేదీ 30.6.2024 నుండి 4.7.2024 వరకు సూర్యాపేట,కోదాడ కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు మొత్తం 2025 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్షా సమయం ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 12.30 వరకు అలాగే మధ్యహం 2.30 నుండి 5.00 వరకు పరీక్షల నిర్వహణ ఉంటుందని తెలిపారు. పరీక్షలు సజావుగా సమర్థవంతంగా నిర్వహించాలని అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. హాస్టల్ వెల్ఫేర్ అధికారి పరీక్షకు నిర్వహణకు కోదాడలో నాలుగు కేంద్రాలు అలాగే సూర్యాపేటలో ఒక కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. అదేవిదంగా డి.ఈ. ఓ పరీక్ష నిర్వహణకు కోదాడలో 3 కేంద్రాలు అలాగే సూర్యాపేటలో ఒక కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్షలు రాసే అభ్యర్థులు ఒక రోజు ముందుగా కేంద్రాలను పరిశీలించుకోవలని అన్నారు.ఉదయం జరిగే పరీక్షకు 8.30 వరకు చేరుకోవాలని అలాగే 9.30 గంటలకు గేట్ మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. తదుపరి పరీక్షకు మధ్యహం 1.00 వరకు చేరుకోవాలని 2.00 గంటలకు గేటు మూసివేయడం జరుగుతుందని తెలిపారు.ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులకు లోపలికి అనుమతి ఉంటుందని అలాగే బయోమెట్రిక్ హాజరు తీసుకోబడుతుందని తెలిపారు.పరీక్షా కేంద్రాలలో వికలాంగుల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించడం జరిగిందని అన్నారు.అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యంగా నిరంతర విద్యుత్ , త్రాగునీరు, టాయిలెట్స్ ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోకి డిజిటల్ వాచ్,సెల్ ఫోన్,టాబ్స్ ,పెన్ డ్రైవ్ లు,పౌచ్ లు,రైటింగ్ ప్యాడ్స్ కాలిక్యులేటర్లు అలాగే బూట్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని సూచించారు.ముక్యంగా మహిళలు ఆభరణాలు అలాగే మెహంది వలన పరీక్ష హాల్ లో బయో మెట్రిక్ క్యాప్చర్ చేయడం ఇబ్బందిగా ఉంటుందని తెలిపారు.పరీక్షల రోజున విధుల్లో ఉన్న అధికారులు సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని అలాగే నియమించిన అధికారులు నిర్దేశించిన సమయానికి చేరుకోవాలని ఇప్పటికే అందరికి విధుల నియామక పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు.పరీక్షా కేంద్రాల్లో శిక్షణ తీసుకున్న అంశాలపై దృష్టి సారించాలని టిజిపిఎస్ సి నిబంధనలు పాటించాలని సూచించారు.అధికారులందరు సమన్వయంతో బాధ్యతాయుతంగా కలసి పనిచేయాలని సూచించారు. పరీక్షలో పాల్గొను అభ్యర్థులు ఒక రోజు ముందుగా పరీక్షా కేంద్రాలను సందర్శించుకోవాలని తెలిపారు.సూర్యాపేట,కోదాడ కేటాయించిన రూట్లలో ఆర్.టి.సి. బస్సులు నడపాలని సూచించారు. అదేవిదంగా అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు గుర్తింపు కార్డు వెంట తీసుకొని రావాలని అన్నారు.పరీక్షల నిర్వహణ సందర్భంగా కోదాడ,సూర్యాపేట కేంద్రాల్లో పోలీస్ లను నియమించడం జరుగుతోందని ఆలాగే నిరంతర పర్యవేక్షణ చేయనున్నట్లు ఆదనవు ఎస్పీ నాగేశ్వర రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో పరీక్షల విభాగం పర్యవేక్షకులు పద్మ రావు,ఏ.ఓ సుదర్శన్ రెడ్డి, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**టీయూడబ్ల్యూజే నల్గొండ జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి**



నల్గొండ కలెక్టరేట్ జూన్ 21, (ప్రజా జ్యోతి): జిల్లా కలెక్టర్ ను కలసిన టీయూడబ్ల్యూజే (ఐ జే యు) నల్గొండ జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నల్గొండ పట్టణం మరియు మండల స్థాయిలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని,మరియు నల్గొండ జిల్లాలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలు వివిధ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నారని అట్టి పాఠశాలల్లో వేలాది రూపాయలు ఫీజులు చెల్లించాల్సి ఉండడంతో ఆ ఫీజులు చెల్లించలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని గతంలో కూడా జర్నలిస్టు పిల్లలకు 50 % రాయితీ కల్పించడం జరిగిందని,మరల నల్గొండ జిల్లాలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పులిమామిడి మహేందర్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు దోటి శ్రీను ,కార్యదర్శి అశోక్ కుమార్, డైలీ చిన్న పత్రికల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పిట్టల రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మదనాచారి,గంగాధరి వెంకటేశ్వర్లు, కోశాధికారి గుడిపాటి శ్రీను, రెడ్డిపల్లి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంగా ఉండాలంటే యోగ తప్పనిసరి

**యోగ సాధన చేస్తున్న జడ్జి సుమలత**

ఆలేరు, జూన్ 21,(ప్రజాజ్యోతి): ఆరోగ్యంగా ఉండాలంటే యోగ తప్పనిసరి అని ఆలేరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి డాక్టర్ సూర సుమలత అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఆలేరు పట్టణంలోని జూనియర్ కోర్టు ప్రాంగణంలో ఉదయం ఏడు గంటలకు న్యాయమూర్తి సుమలత యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదులు, కోర్టు సిబ్బందిని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ శారీరకంగా, మానసికంగా ఎంతో ఒత్తిడికి గురవుతున్నారని తాత్కాలిక ఉపశమనానికి ఔషధాలు వాడుతున్న అవి తాత్కాలికమేనని, సంపూర్ణంగా మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే మన పూర్వీకులు ఆచరించిన యోగాసనాలు చేయడం ద్వారా మెరుగైన, సంపూర్ణమైన ఆరోగ్యాన్ని సాధించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాను చేయడం ద్వారా మానసిక ఒత్తిడి దూరం చేసుకోవచ్చని, దినసరి కార్యక్రమాలను చురుకుగా సమర్థంగా చేయడానికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జూకంటి రవీందర్, న్యాయవాదులు రావుల రవీందర్, హరికృష్ణ, పి రవికుమార్, తోటకూర రాజు, కోర్టు సూపరిండెంట్ అశోక్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# అధిక ధరలకు పుస్తకాల అమ్మకాలు

**నిలువ చేసిన పాఠ్యపుస్తకాలు**




ఆలేరు, జూన్ 21,(ప్రజాజ్యోతి): నిబంధనలను బేఖాతరు చేస్తూ అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అమ్ముతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కాసుల నరేష్ ఆరోపించారు. శుక్రవారం ఆలేరు పట్టణానికి చెందిన ప్రముఖ స్కూలు యాజమాన్యం బహిరంగంగానే పాఠ్యపుస్తకాలను అధిక ధరలకు అమ్ముతున్న పాఠ్యపుస్తకాల విక్రయ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా స్కూల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు మార్కెట్ ధర కంటే ఎక్కువ ధరకు అమ్ముతున్నారని, విషయము తెలిసినా ఏమి చేయలేని పరిస్థితి ఉందని వాపోయారు. స్కూల్ యాజమాన్యం నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ తప్పనిసరిగా ఇక్కడనే కొనుగోలు చేయాలని ఆశ పెట్టడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ధర ఎక్కువైన కొనుగోలు చేస్తున్నారని ఇది నిబంధనలకు విరుద్ధమని తెలిసిన అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై మండల విద్యాధికారి కి సమాచారం ఇచ్చిన పాఠ్యపుస్తకాలు అధిక ధరలకు అమ్ముతున్న విషయం తమ దృష్టికి రాలేదని, విషయంలో మేము ఏమి చేయలేము అని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని అన్నారు. ఈ విషయంలో జిల్లా అధికారులు పాఠ్యపుస్తకాల పేరుతో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు కాముని ప్రణయ్, కందుల నాగరాజు, చింతకింది మల్లికార్జున్, కుడికాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారన్న వచ్చిపోవమ్మ వానమ్మ

**వర్షాల కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న రైతన్నలు**

**అష్టకష్టాలతో దుక్కులు దున్నిన రైతులు**

**ఆకాశంవైపు చూస్తున్న రైతన్న**



నిడమనూరు,జూన్ 21(ప్రజాజ్యోతి ):రోహిణి కార్తె అయిపోవడంతో మృగశిరకార్తెలో వర్షాలు పడుతాయని రైతన్నల ప్రగాఢ నమ్మకం.మృగశిర కార్తె వచ్చిన సందర్భంగా చిదుర మొదరు జల్లులు పడడంతో నిడమానూరు మండల పరిధిలోని సోమారిగూడెం గ్రామానికి చెందిన కౌలు రైతు బొమ్ము శంకరయ్య 6ఎకరాలు భూమిని కౌలుకు తీసుకొని పత్తి కర్ర తొలగించి..ఫ్లవ్ వేసి గుంటికవేసి పత్తి గింజలు నాటుకున్నారు...రైతన్నలు దుక్కులు చేసుకొని విత్తనాలు నాటుకున్న తర్వాత వర్షాలు ముఖం చాటేయడంతో రైతు 6ఎకరాల కోసం 22 పత్తి గింజలు ప్యాకెట్లు గాను ఒక ప్యాకెట్ ధర రూ. 865 లు,రూ. 19,030 ఖర్చు చేసి కోనుగోలు చేశారు.దీంతో ట్రాక్టర్ కిరాయి ఖర్చు రూ. 40వేలు మొత్తం సుమారు రూ60వేలు ఖర్చు చేసి పత్తి గింజలు ప్యాకెట్లు కోనుగోలు చేసి గింజలు నాటితే...అవి మొలకెత్తక్క పోవడంతో రైతు తీవ్రంగా నష్టం వాటిల్లిందని స్థానిక ప్రజలు పలువురు రైతులు పేర్కొంటున్నారు.అయితే ఈ కార్తెలో వర్షాలు తప్పకుండా పడుతాయనే నమ్మకంతో రైతన్న అప్పులు చేసి మరీ పత్తి విత్తనాలు విత్తుకోగా అప్పటి నుండి నేటి వరకు మోస్తరు వర్షం కూడా రాకపోవడంతో పత్తిగింజలు మొలవకుండా భూమిలోనె మాడిపోయాయి. భూగర్భ జలాలు ఎండిపోవడంతో బావుల్లో నీరు కూడా అడుగంటిపోయింది. దీంతో రైతన్నలు బాధ వర్ణణాతీతం. శతసారన్న వచ్చిపోవు వానమ్మ అంటూ ఆకాశంవైపు చూడడం తప్ప తాము చేయగలిగిందేమి లేదని రైతన్నలు దిగులు చెందుతున్నారు. కార్తె చివరి రోజుల్లోనైనా వర్షం పకడపోతుందా అని రైతన్నలు గంపెడాశతో ఎదురు చూస్తున్నారు. ఏది ఏమైనా రైతన్న అప్పులు చేసి మరీ పంటు సాగుచేస్తున్నా వరణుడు కరుణించకపోతే రైతులు అప్పుల ఊబిలో కురుకపోకతప్పదని పలువురు పేర్కొంటున్నారు.

# నైతిక విలువలు లేని మనిషిగా తనకు తానే రుజువు చేసుకొన్న రేవంత్ రెడ్డి

కోదాడ టౌన్ జూన్ 21 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రతిపక్ష ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ఇంటికి వెళ్ళి మరీ తమ కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయింపును ప్రోత్సహించటం రాష్ట్ర రాజకీయ చరిత్రలో అత్యంత దురదృష్టకర చీకటి సంఘటన అని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు విమర్శించారు. కేవలం తనకున్న వాగ్దాటితో రేవంత్ రెడ్డి బిఆరెస్ ప్రభుత్వం మీద ఉన్న ప్రజల అసంతృప్తిని రెచ్చగొట్టి ముఖ్యమంత్రి అయ్యాడని చెప్పారు. ఇన్నాళు మాట మీద నిలబడని వ్యక్తి అనుకొన్నాం కాని ప్రతిపక్ష ఎమ్మెల్యే ఇంటికి వెళ్ళి పార్టీ ఫిరాయింపును ప్రోత్సహించిన తీరును చుస్తే రేవంత్ రెడ్డి వ్యక్తిత్వం, నీతి, నిజాయితీ, నైతిక విలువలు లేని మనిషిగా తనకు తానే నిరూపించుకొన్నాడని విమర్శించారు. రేవంత్ రెడ్డి వ్యవహార శైలి చూస్తుంటే ఆంధ్రప్రదేశ్ ను వదిలిన గ్రహణం తెలంగాణ వైపుకు మళ్ళిన భావన కలుగు తున్నదని చెప్పారు. రేవంత్ రెడ్డి మోసపూరిత, అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో ప్రజాస్వామ్య వాదులందరూ ఉద్యమాల బాట పట్టాల్సిన ఆవశ్యకత ఉన్నదని చెప్పారు.

# నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు




కోదాడ టౌన్ జూన్ 21 (ప్రజాజ్యోతి): పాఠశాలలు కళాశాలల బస్సులకు సంబంధించి రవాణా శాఖ ,ప్రభుత్వం నియమ నిబంధనలను పాటించనట్లయితే సదరు విద్యాసంస్థల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంవిఐ వెంకటయ్య పేర్కొన్నారు మండల పరిధిలోని నల్లబండగూడెం వద్ద గల రవాణా శాఖ సరిహద్దు చెక్పోస్ట్ వద్ద పాఠశాలల కళాశాలల బస్సుల పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థల వాహనాలు ప్రభుత్వ నిబంధనల మేరకు ఫిట్నెస్ లను అన్ని ధ్రువపత్రాలను ప్రతి సంవత్సరం తప్పనిసరిగా తనిఖీ చేయించుకోవడంతో పాటు సరియైన ధ్రువపత్రాలను పొందాలన్నారు వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లను బస్సులలో కల్పించవలసిన బాధ్యత యాజమాన్యాలపైనే ఉంటుందన్నారు నిబంధనలు పాటించకుండా వాహనాలను నడిపినట్లయితే వాహనాలను సీజ్ చేయటంతో పాటు సదరు యాజమాన్యాలపై చర్యలు తీసుకోబడతాయి అన్నారు ఈ మూడు రోజులలో ఐదు బస్సులను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు ఈ తనిఖీలలో ఏ ఎం వి ఐ లు దీప్తి ఆదిత్య సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా ఇంటర్నేషనల్ యోగా డే

హాలియా,జూన్21(ప్రజా జ్యోతి) : అంతర్జాతీయ పదవ యోగా దినోత్సవం పురస్కరించుకొని హాలియా పట్టణంలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాలలో యోగ గురువు జానీ ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు యోగాసనాలు ప్రాణాయామం సాధన చేశారు. అనంతరం నిత్యజీవితంలో విద్యార్థులు యోగా ద్వారా ఏకాగ్రతను సాధించడం, మానవుడి శ్రేయస్సు కోసం యోగా యొక్క విశిష్టతను జానీ విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మొదాల రవీందర్, కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు,డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కాడెద్దులు కనుమరుగు... పదేళ్లలో తగ్గిన పశువులు...

నిడమనూరు, జూన్ 21(ప్రజా జ్యోతి):ఒకప్పుడు ఏరువాక పౌర్ణమి అంటే ఇంట్లో ఉన్న కాడెద్దులకు పూజలు చేసి, వ్యవసాయానికి సంబంధించిన పనులను మొదలు పెట్టేవారు. కానీ ఇప్పుడు కాలం మారింది. దుక్కి దున్నాలన్నా.. విత్తు వేయాలన్నా.. పండించిన పంట ఇంటికి చేరాలన్నా, ఒకప్పుడు కాడెద్దులు, ఎడ్లబండిని ఉపయోగించేవారు. కానీ ఇప్పుడు వ్యవసాయంలో యాంత్రీకరణ నేపథ్యంలో ట్రాక్టర్లు ఇతర పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ క్రమంలో ఎడ్లబండి జాడ ప్రశ్నార్థకంగా మారింది.

**-కాడెద్దులు చూద్దామన్నా కనిపించవాయే...**

ఇక కాడెద్దులు చూద్దామన్నా కానరాని పరిస్థితి ఏర్పడుతోంది. కొన్ని గ్రామాల్లో ఒకటి... రెండూ కనిపిస్తూ నాటి జ్ఞాపకాలను గుర్తు చేస్తున్నాయి. జోడెద్దులను ఎవరైనా కొనుగోలు చేయాలన్నా ధరలు ఆకాశన్నంటుతున్నాయి. గతంలో రైతుకు వెన్నుదన్నుగా నిలిచిన ఎడ్లబండ్లు నేడు ఉనికిని కోల్పోతున్నాయి.



గతంలో ప్రతి రైతు ఇంటి వద్ద కాడెద్దులు, ఎడ్లబండ్లు రైతుకు అండగా ఉండేవి.

**-నాడు వ్యవసాయానికి కాడెద్దులు, ఎడ్లబండ్లు..**

నాడు వ్యవసాయంలో కాడెద్దులు, ఎడ్లబండి ముఖ్య భూమికను పోషించేవి. సాగులో రైతుకు అండగా నిలిచేవి. ఏటా పంటల దుక్కులు దున్నేందుకు, విత్తనాలు వేసేందుకు కాడెద్దులు ఉండాల్సిందే. అసలు ఎద్దులు, ఎడ్లబండి లేని రైతు కుటుంబాలు ఉండేవి కాదు. ఇప్పటికీ వీటికి డిమాండ్ ఉన్నా మారిన వ్యవసాయ పరిస్థితులతో వీటి ఉనికి కరువవుతోంది. పల్లెటూర్లలో పాత రోజులు గుర్తుచేసుకొని మట్టి కాడెద్దులును తయారు చేసి పూజలు చేస్తున్నారు.

**-పనులు వేగంగా కావాలని...**

పనులు వేగంగా చేపట్టాలని ట్రాక్టర్లతో పనులు చేస్తున్నారు. దీంతో ఎడ్ల అవసరం లేకుండానే పోతోంది. ఎడ్లు లేక పోవడంతో ఎడ్ల బండ్లను కూడా అమ్ముకుంటున్నారు. దీంతో గ్రామాల్లో ఎడ్ల బండ్లు లేకుండా పోయాయి. పాత కాలంలోనే సాగు విధానం బాగుండేదంటున్నారు రైతులు.

**-పోషించలేకే...**

ఇక మరి కొంతమంది రైతులు కాడెడ్లను పెంచి పోషించ లేకనే ఉన్న ఎడ్లను అమ్ముకున్నాం అంటున్నారు.ఎడ్లబండ్ల పై తోటలకు వెళ్లినప్పుడు చిల్లి గవ్వ ఖర్చు లేకుండా కూలీలను తోటలకు తీసుకెళ్లే వాళ్లం అంటున్నారు. కానీ ఇప్పుడు ఆటోలు, పెట్టి తరలిస్తున్నారని చెబుతున్నారు. అప్పటి కాలంలో ఎడ్లబండ్ల సందడి వేరే ఉండేదంటున్నారు.



# నీట్ పరీక్ష పత్రం లీకేజీకి నిరసన

**ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం**

మునుగోడు జూన్ 21(ప్రజాజ్యోతి): నీట్ పరీక్ష పత్రం నికేజీకి నిరసనగా ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం. మునుగోడు మండల కేంద్రం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీమనపల్లి సైదులు ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులు, నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీనాయకులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడితే రానున్న రోజుల్లో భాజపా పార్టీకి బుద్ధి చెప్తామని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులంతా ఒక్కతాటిపై నిరసన వ్యక్తం చేశారు.

# యువత స్వయం ఉపాధితోనే ఉపాధి

**కొండమల్లేపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ**

పెద్దా ఆడిశార్లపల్లి మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిననూతన. వస్త్రలయని ని కొండమల్లెపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఈ వయసులోనే సమయాన్ని వృధా చేయకుండా స్వయం ఉపాధితో అభివృద్ధి చెందేలా ప్రతి ఒక్క యువకులు తన కాలపై తనే నిలిచే విధంగా ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కోసం వేచి చూడకుండా ముందుకు రావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాస్టర్ కాలేబు,. గుడిపల్లి ఎస్ఐ నరసింహులు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అడేపు సతీష్,మాజీ సర్పంచ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# యోగా కేవలం శారీరక పరమైన స్వస్థత చేకూర్చడమే కాక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని కలిగిస్తుంది



నల్లగొండ జూన్ 21(ప్రజాజ్యోతి): యోగా, ప్రాణాయామం సాధన ద్వారా ఆరోగ్యకర జీవనం సాధ్యమవుతుందని భారత ఆహార సంస్థ నల్గొండ డివిజనల్ సుశీల్ కుమార్ సింగ్ పేర్కొన్నారు. అంతర్జతీయ యోగా దినోత్సవం సందర్భంగా సంస్థ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన మాట్లాడుతూ యోగా కేవలం శారీరక పరమైన స్వస్థత చేకూర్చడమే కాక , మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరుస్తుందనీ తద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుందని పేర్కొన్నారు. ప్రాచీన సమాజం మన ఆధునిక సమాజానికి ఇచ్చిన అత్యంత అమూల్యమైన సంపదగా యోగాను అభివర్ణించిన ఆయన ప్రతి ఒక్కరూ యోగా సాధనను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని అభిలషించారు. కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు కామన్ యోగా ప్రోటోకాల్ ప్రకారం యోగా సాధన చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు రఘుపతి, కృష్ణవేణి, సుమిత్, అజయ్, స్వాతి మరియు యోగా శిక్షకులు సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఇంటర్నేషనల్ యోగా డే

హాలియా, జూన్ 21 (ప్రజాజ్యోతి): అంతర్జాతీయ పదవ యోగా దినోత్సవం పురస్కరించుకొని హాలియా పట్టణంలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాలలో యోగ గురువు జానీ ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు యోగాసనాలు ప్రాణాయామం సాధన చేశారు. అనంతరం నిత్యజీవితంలో విద్యార్థులకు యోగా ద్వారా ఏకాగ్రతను సాధించడం,మానవుడి శ్రేయస్సు కోసం యోగా యొక్క విశిష్టతను జానీ విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మొదాల రవీందర్, కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు,డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయు లు,విద్యార్థులు పాల్గొన్నారు.



# చింతగూడెంలో యోగా దినోత్సవం

హాలియా, జూన్ 21 (ప్రజా జ్యోతి) : శారీరక మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని,యోగా చేయడం మన దైనందిన కార్యక్రమంలో భాగంగా మారాలని చింతగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బిరెడ్డి వేమారెడ్డి అన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండి భారతదేశం అద్భుతమైన యోగా విధానాలను ప్రపంచానికి అందించిందన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గడ్డం శ్యాంప్రసాద్, ఎం.డి పాషా,పురం వెంకటయ్య డా. సాగర్ల సత్తయ్య,పేర్ల వెంకటేశ్వర్లు, దూసరి మధు,ఈగల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# చుట్టపు చూపుగా వస్తే చర్యలు తప్పవు

**ఎమ్మెల్యే మందుల సామెల్**

శాలిగౌరారం, జూన్ 21 (ప్రజా జ్యోతి): చుట్టపు చూపుగా వచ్చే సిబ్బందిపై చర్యలు తప్పవని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. శుక్రవారం రోజు శాలిగౌరారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే సామేల్ ఆకస్మిక తనిఖీ చేసి రికార్థులను పరిశీలించారు. ఎమ్మెల్యే తనిఖీ సమయంలో డాక్టర్ సూర్య శిల్ప , సిహెచ్ఓ వెంకటేశం , పి హెచ్ ఎన్ రాములమ్మ , స్టాప్ నర్స్ రమాకుమారి , డిఇఓ జయశ్రీ తో పాటు ఇద్దరు ఆయమ్మలు గైర్హాజర్ గా ఉన్నారు.ఎమ్మెల్యే వెంటనే డాక్టర్ సూర్య శిల్పకు ఫోన్ చేయగ తాను వల్లాల గ్రామంలో నిర్వహిస్తున్న యోగ కార్యక్రమంలో ఉన్నాని చెప్పారు.మిగితా సిబ్బంది ఎందుకు రాలేదని ప్రశ్నించగా.. వారు లీవ్ పెట్టారని డాక్టర్ సూర్య శిల్ప ఎమ్మెల్యేకి చెప్పింది. లీవ్ పెడితే లీవ్ లెటర్లు ఎక్కడ ఉన్నాయని ఎమ్మెల్యే అడుగగా తనకు ఫోన్ చేసి చెప్పారని డాక్టర్ సమాధానం ఇచ్చారు. శుక్రవారం రోజు గైర్హాజర్ అయిన సిబ్బంది పైన చర్యలు తీసుకునేందుకు జిల్లా డి ఎం హెచ్ ఓ కు వివరిస్తానన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం కోట్లు ఖర్చు పెట్టి ఆసుపత్రి నిర్మిస్తే చుట్టపు చూపుగా వచ్చే వైద్య సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.అక్కడే ఉన్న హెల్త్ సూపర్ వైజర్ విజయలక్ష్మితో ఆరోగ్య కేంద్రం పని తీరుపై వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం చిత్తలూరు గ్రామానికి చెందిన కాంగ్రేస్ నాయకుడు గిరిగాని జయప్రకాష్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నాడు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు , పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# యోగాతో ఆరోగ్యవంతమైన సమాజం

**ప్రపంచానికి యోగా విద్య అందించిన ఘనత మన దేశానిదే**
**వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజకుమారి**
**యుక్త వయస్సు నుంచే యోగా సాధన చేయాలి**
**జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నిత్యానంద**




నల్లగొండ జూన్ 21(ప్రజాజ్యోతి): శారీరక శ్రమ ప్రాధాన్యత తగ్గిన తరుణంలో ప్రతి ఒక్కరూ యోగాను రోజువారీ జీవితంలో భాగంగా చేసుకుంటే ఆరోగ్య వంతమైన సమాజం సాధ్యం అవుతుందని నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.ఎన్. రాజకుమారి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కేంద్ర సమాచార, ప్రసార మంత్రత్వ శాఖ పరిధి లోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ వైద్య కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా క్షేత్ర ప్రచార అధికారి కోటేశ్వర్ రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.ఎన్. రాజకుమారి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నిత్యానంద, జిల్లా యువజన అధికారి ప్రవీణ్ సింగ్, వైద్య కళాశాల అధ్యాపక సిబ్బంది, యోగ గురువు శంకరయ్య అతిధులుగా హాజరయ్యారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆరోగ్య సమాజం తోనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యం అని పేర్కొన్నారు. పని ఒత్తిడికి గురి అవుతున్న వైద్యులకు యోగాతో ఉపశమనం లభిస్తుంది అన్నారు.

ఆహారం, పర్యావరణం కలుషితం అవుతున్న తరుణంలో యోగా సాధన చాలా ముఖ్యంగా మారింది అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నిత్యానంద అన్నారు. యువజన అధికారి ప్రవీణ్ సింగ్ మాట్లాడుతూ ప్రపంచానికి యోగా లాంటి అద్భుత వ్యాయామ విద్య ను ప్రపంచానికి అందించిన ఘనత భారతదేశానికే దక్కుతుందని తెలిపారు. ఈ సందర్భంగా యోగా గురువు శంకరయ్య విద్యార్థులుతో యోగాసనాలు, సూర్య నమస్కారాలు సాధన చేయించారు. విద్యార్థులకు యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ' అనే అంశం పై వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈకార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.







## రోజ్ పాఠశాలలో ఘనంగా యోగ దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, జూన్ 21 (ప్రజాజ్యోతి): మనస్సును ఏకాగ్రతంగా ఉంచడంలో ప్రధాన ఆయుధం యోగ అని రోజ్ బర్డ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ జానీ బేగం అన్నారు. శుక్రవారం ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలిసి ప్రిన్సిపాల్ బేగం జానీ,ఉపాధ్యాయులు యోగ ఆసనాలు వేశారు.ప్రిన్సిపాల్ జానీ బేగం విద్యార్థులకు యోగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజు, వెంకటేశం, నజ్మా, నర్మద,శిరీష, గౌరీ, ప్రియ, సరిత, క్రాంతి, ఝాన్సీ, మమత,మౌనిక, సాయి చంద్ర పాల్గొన్నారు.

## పాఠశాల యూనిఫాం తయారీ కేంద్రం ప్రారంభం

**ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీటీసీ బోయ ఇందిరా సంజీవ**




చౌటుప్పల్, జూన్ 21( ప్రజా జ్యోతి ) ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని ఎంపీటీసీ బోయ ఇందిరా సంజీవ అన్నారు.శుక్రవారం పంతంగి గ్రామంలో స్కూల్ యూనిఫాం తయారీ కేంద్రం ను ఎంపీటీసీ బోయ ఇందిరా సంజీవ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్,మహిళా సంఘం అధ్యక్షురాలు దూడల కల్పన, బొమ్మల సంతోష్, విలేజ్ బుక్ కిపర్స్, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నీట్ అక్రమాలపై తెలంగాణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో భారీ ర్యాలీ

**పాల్గొన్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**



భువనగిరి,జూన్ 21 (ప్రజాజ్యోతి): నీట్ లో పేపర్ లీక్ లు, అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని,దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ ఇచ్చిన,పిలుపులో భాగంగా గాంధీ భవన్ నుంచి ట్యాంక్ బండ్ అంబేద్కర్ బొమ్మ వరకు భారీ ప్రదర్శన.జరిగింది ర్యాలీ లో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి,యువజన కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్,జోహార్ కుమార్,పరమేష్ నవీన్,స్వామి తదితరులు ర్యాలీ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నీట్ ను సరిగ్గా నిర్వహించకుండ విద్యార్థుల భవిష్యత్ తో ఆటలా డుతుందని దీనిపై పార్లమెంట్ మాట్లాడి విద్యార్థుల కు న్యాయం జరిగే విధంగా పోరాడుతానని అన్నారు.అదే విధంగా సిట్టింగ్ జడ్జ్ తో విచారణ జరిపి నీట్ పేపర్ లీక్ చేసి లక్షలకు అమ్ముకున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు.

## తెరువని మోడల్ స్కూల్ బాలికల హాస్టల్

**ఎస్ ఓ నిర్లక్ష్యం విద్యార్థినుల అవస్థలు**

నాగారం జూన్ 21 ప్రజా జ్యోతి: రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలను తిరిగి ప్రారంభించి ఇరవై రోజులు అవుతున్నప్పటికీ నాగారం మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్ లో ఉన్న బాలికల హాస్టల్ తెరవకపోవడం ఎస్ ఓ నిర్లక్ష్యానికి నిదర్శనమని విద్యార్థులలో తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలల ప్రారంభానికి రెండు రోజుల ముందే హాస్టల్ వసతులను పరిశీలించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 1న హాస్టల్ ను తిరిగిన ప్రారంభించాల్సి ఉండగా అక్కడ బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారిని మాత్రం ఇవేమీ పట్టనట్లుగా వ్యవహరించడం బాధాకరమని అన్నారు. గత మూడు రోజులుగా విద్యార్థునిలు కళాశాలకు హాజరవుతూ తిరిగి ఇంటికి వెళ్తున్నారు. రవాణా సౌకర్యం లేని విద్యార్థులు మాత్రం కళాశాలకు రావడానికి ఇబ్బందులు పడుతూ గైరాజరవుతున్నారని తెలిపారు. గురువారం రోజు 14 మంది విద్యార్థినిలు కళాశాలకు హాజరై తిరిగి ఇంటికి వెళ్లినట్లు తెలుస్తోంది. శుక్రవారం ఏడుగురు విద్యార్థులు కళాశాలకు హాజరైనారు. మధ్యాహ్నం భోజనాన్ని ఇంటి వద్ద నుండి తెచ్చుకుంటున్నామని వారు తెలిపారు. రోజులు కలుస్తుండటంతో కళాశాలలో పాటలు తప్పిపోతున్నాయని విద్యార్థులను ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు స్పందించి స్పెషల్ ఆఫీసర్ పై చర్యలు తీసుకొని హాస్టల్ ను ప్రారంభించాలని కోరారు.

ఫోన్లో లో ఎస్ ఓ వివరణ కోరగా పాఠశాలలో మోటర్ కాలిపోయిందని చిన్నచిన్న మరమ్మతులు ఉన్నాయని అందుకే హాస్టల్ తెరవలేదని తెలిపారు. విద్యార్థినిలు ఎవరు హాస్టల్ కు రాలేదని అన్నారు.



## వల్లాల ఆదర్శ పాఠశాలలో యోగ దినోత్సవం



శాలిగౌరారం, జూన్ 21,( ప్రజా జ్యోతి): అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శాలిగౌరారం మండల పరిధిలోని వల్లాల ఆదర్శ పాఠశాలలో ఎన్సిసి క్యాడెట్లు యోగ సాధన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జి.రాగిణి మాట్లాడుతూ.. ప్రతిరోజు యోగ చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, క్రమం తప్పకుండా సాధన చేస్తూ రోజువారి కార్యక్రమంలో భాగస్వామ్యం చేసుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యోగ మాస్టర్ రాచకొండ శ్రీధర్ ఎన్సిసి క్యాడేట్లకు పలు యోగాసనాలను అభ్యాసం చేయిస్తూ, యోగ గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి థర్డ్ ఆఫీసర్ శీలం భద్రయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మహేందర్ ఆశయ సాధనకు కృషి

**సిపిఎం మండల కార్యదర్శి పగిళ్ళ లింగారెడ్డి**

భూదాన్ పోచంపల్లి, జూన్ 21 (ప్రజాజ్యోతి): కామ్రేడ్ మహేందర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని సిపిఎం మండల కార్యదర్శి పగిళ్ళ లింగారెడ్డి అన్నారు. కామ్రేడ్ వేముల మహేందర్ మూడవ వర్ధంతి సందర్భంగా పోచంపల్లి కార్యాలయంలో కోదండరాం రెడ్డి పెద్దన్న భవనంలో నివాళులు అర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి పగిళ్ళ లింగారెడ్డి మాట్లాడుతూ వేముల మహేందర్ తన జీవితాన్ని ప్రజా సమస్యలపై పోరాటానికి అంకితం చేసిన వ్యక్తి అని నిరంతరం ప్రజా సమస్యలే తన సమస్యలుగా భావించి అనేక ఉద్యమాలు చేసి ప్రజా సమస్యలను పరిష్కారం కోసం పోరాడిన నాయకుడు కామ్రేడ్ వేముల మహేందర్ అని అన్నారు. వారి ఆశయ సాధన



కోసం ప్రతి ఒక్కరు కృషి చేసి వారి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గుడూరు అంజిరెడ్డి మండల కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్ర రెడ్డి ప్రసాదం విష్ణు మంచాల మధు సభ్యులు నేలకంటి జంగయ్య నోముల కృష్ణారెడ్డి పత్తి బిక్షపతి పట్టణ కమిటీ సభ్యులు గూడూరు కృష్ణారెడ్డి యాదగిరి కృష్ణ వెంకటరెడ్డి సత్యనయరణ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీటీసీ

మునగాల జూన్ 21 (ప్రజా జ్యోతి): మునగాల మండలం రేపాల గ్రామం ఎంపీటీసీ సోమపంగు మోహన్ తెలంగాణ రాష్ట్ర మంత్రి నలమాల ఉత్తంకుమార్ రెడ్డి నీ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ ముద్దుల చెరువు స్టేజి నుండి మోతే వరకు కోదాడ నియోజకవర్గం ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి సహకారంతో 25 కోట్ల రూపాయలతో డబల్ రోడ్డు మంజూరు చేసినందుకుగాను మంత్రి నీ కలిసి కృతజ్ఞతలు తెలిపినట్లు ఎంపీటీసీ అన్నారు.

## కమ్యూనిస్టు కార్యకర్తలకు నిలువెత్తు నిదర్శనం వేముల మహేందర్

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్



భువనగిరి,జూన్ 21(ప్రజాజ్యోతి): వేముల మహేందర్ మూడవ వర్ధంతి సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాల యంలో నిర్వహించడం జరిగింది.ముందుగా వేముల మహేందర్ గారి చిత్రపటానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పూలమాలలు వేసి,నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ వేముల మహేందర్ నిరంతరం ప్రజల కోసం పోరాటం చేస్తూ ప్రజా ఉద్యమాలు పాల్గొంటూ, నమ్మిన కార్యకర్తగా సిద్ధాంతం కోసం పాటుపడిన వ్యక్తిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా ,సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యు లుగా పనిచేశారు,కుల వివక్ష తకు వ్యతిరేకంగా అంటరా నితనానికివ్యతిరేకంగా పోరాడిన వ్యక్తిగా,ఆయన జీవితకాలం పేద ప్రజల కోసం కమ్యూనిస్టు పార్టీ కోసం జిల్లాలో అనేక గ్రామాల్లో కూలి పోరాటాలు చేస్తూ,దళితుల తరపున పోరాటం చేసిన వ్యక్తిగా,ఇల్లు, ఇళ్లస్థలాల కోసం పోరాటం చేసినారు, ఆయన లేని చోటు సిపిఎం పార్టీకి తీవ్రమైన లోటుగా, ఆయన ఆశయాల,సాధన కోసం ముందుకు వెళుతూ ఆయన చూపిన మార్గంలోనే ప్రయాణిస్తూ,ప్రజా ఉద్యమాలకు రూపొంది స్తామని జూలై నెలలో గ్రామ గ్రామన ప్రజా సమస్యలను తెలుసుకుని , గ్రామాల్లో స్థానిక సమస్యలపై పోరుయాత్ర చేస్తామన్నారు... ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ,మాయ కృష్ణ, జిల్లా నాయకులు ర్యకల శ్రీశైలం,ఈర్లపల్లి ముత్యాలు లావుడియా రాజు,పల్లెర్ల అంజయ్య,ఎల్లయ్య వల్లపు దాస్ రాంబాబు చంద్రయ్య, రావిరెడ్డి ప్రతాప్ రెడ్డి, జన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు..

## ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం

### కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి

### నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించాలి

సంస్థాన్ నారాయణపురం, జూన్ 21, (ప్రజాజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం నీటి పరీక్షలు సక్రమంగా నిర్వహించడంలో విఫలమైందని ఆరోపిస్తూ ప్రధాని మోడీ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రదేశాల మేరకు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలు అన్నింటిలోనూ అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. సంవత్సరాంతం పరీక్షల కోసం కష్టపడి చదువుకున్న విద్యార్థులకు నీటి పరీక్షలలో జరిగిన అవకతవకల వల్ల తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. అక్రమార్కులకు ఎన్డీఏ ప్రభుత్వం అవకాశం కల్పిస్తున్నదని ఆరోపించారు. నీట్ పేపర్ అవక తవకలపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, డిసిసి ఉపాధ్యక్షుడు మందుగల బాలకృష్ణ, నాయకులు రాసమల్ల యాదయ్య, ఎండి నయీమ్ షరీఫ్, కొరిమిద్దె గోపాల్, కరెంటోత్ రమేష్ నాయక్, గడ్డం శంకరయ్య, ఏపూరి గోపాల్, వీరస్వామి, మందుగుల లక్ష్మయ్య, గంగయ్య, బద్దుల యాదగిరి, చిలువేరు కృష్ణ, శ్రీను, శంకర్, దేవా, యాదయ్య, రవి, నిజాం, అంజయ్య, లోకనాదం తదితరులు



# ప్రజావాణి కార్యక్రమాన్ని అర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

నల్లగొండ జూన్ 21(ప్రజాజ్యోతి): వచ్చే సోమ వారం నుండి మండలాలలో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని అర్థవంతంగా నిర్వహించా లని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దారులు, ఇతర అధికారులతో ధరణి భూ సమస్యలు, ప్రజావాణి కార్యక్రమ నిర్వహణ తదితర అంశాలపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండల స్థాయి ప్రజావాణి పై ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలి. ముఖ్యంగా ప్రజావాణి జరిగే తీరును వివరించాలి. ప్రజల సమస్యలు మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి ద్వారానే పరిష్కారం అవుతాయి అన్న విషయాన్ని విస్తృతంగా ప్రజలకు స్పష్టంగా తెలియాలి. సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజావాణి కి వచ్చే ఫిర్యాదుదారులకు ఆయన పలు సూచనలు చేశారు.

ప్రజావాణి కార్యక్రమం మండలాలలో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతుంది. ఎంపీడీవో అధ్యక్షతన మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్ ,మండల విద్యాధికారి, వ్యవసాయ అధికారి, ఏపిఎం తోపాటు , సంక్షేమ, అభివృద్ధి శాఖల అధికారులందరూ ప్రజావాణిలో ఉంటారు.ప్రజలు సమర్పించే ఆర్జీలను నమోదు చేసుకునేందుకు ప్రజావాణి నిర్వహించే హాల్లో కంప్యూటర్లు, ప్రింటర్లు, సిబ్బంది,తాగు నీరు,ప్రజలు వేచి ఉండేందుకు వసతి వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తాం.......ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులన్నింటిని ఆన్లైన్లో పొందు పరచడం జరుగుతుంది. ప్రతి ఫిర్యాదు కు ఫిర్యాదు స్వీకరించినట్లు రసీదు ఇస్తాం......ప్రతి ఫిర్యాదుకు ఒక




ప్రజావాణి ఐడి నంబర్ నుఏర్పాటు చేస్తాం.......ఫిర్యాదు అందిన వెంటనే అక్కడే పూర్తిగా ఒకటికి రెండుసార్లు క్షున్నంగా చదివి వెంటనే పరిష్కరించేందుకు ఏర్పాటు చేస్తాం.......ఒకవేళ ఆ సమస్య పరిష్కారం కానట్లయితే ఏ స్థాయిలో పరిష్కారం అవుతుందో ఫిర్యాదుదారుకు సూచిస్తాం ఒకవేళ సమస్య పరిష్కారం కానట్లయితే ఎందుకు కావటం లేదో కూడా ఫిర్యాదుదారుకు స్పష్టంగా రాతపూర్వకంగా తెలియజేస్తాము. ఫిర్యాదుదారులు వారు ఏ సమస్యపై ప్రజావాణికి వస్తారో అందుకు సంబంధించిన రుజువులు, కాగితాలను తీసుకొని రావాలి. ఉదాహరణకు 500 రూపాయలకు ఎల్పిజి సిలిండర్ రాయితీ పొందేవారు వారి ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, ఇదివరకు ఉన్న ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ నెంబర్ వంటి ఆధారాలతో రావాలి. గృహ జ్యోతి కింద ఉచిత విద్యుత్ పొందాలనుకునేవారు వారు ఇదివరకు చెల్లించిన కరెంట్ బిల్,మీటర్ నంబర్, ఆధార్ కార్డు, ఇతర ఆధారాలతో రావాలి. అలాగే భూములకు సంబంధించిన సమస్యలకు సంబంధించి అన్ని పత్రాలతో సహా హాజరు కావాలి. దరఖాస్తులో వారి సమస్యను స్పష్టంగా పేర్కొంటూ అన్ని ఆధారాలతో ప్రజావాణికి వచ్చినట్లయితే పరిష్కారము సులభం అవుతుంది. మండల స్థాయిలో సమర్పించిన ఫిర్యాదుకు 15 రోజులైనా పరిష్కారం లభించనట్లయితే అప్పుడు మాత్రమే జిల్లా స్థాయి ప్రజావాణికి రావాలి. జిల్లా స్థాయి ప్రజావాణిలో అత్యవసర సమస్యలు, దివ్యాంగుల సమస్యలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుంది. మండల స్థాయిలో సమర్పించిన ఫిర్యాదులు 15 రోజులైన పరిష్కారం కానివి జిల్లా స్థాయి ప్రజావాణికి వస్తే వాటికి రెండవ ప్రాధాన్యత ఉంటుంది. అలాగే నేరుగా జిల్లాస్థాయి ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులకు రెండవ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. జిల్లాస్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉంటుంది . ప్రజలు వారి సమస్యల పరిష్కారానికి మండలాలలో సంప్రదించడమే సరైన మార్గం అనంతరం జిల్లా కలెక్టర్ రెవిన్యూ కి సంబంధించిన అంశాలపై రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. తాసిల్దార్ లాగిన్ లో ఉన్న వివిధ రకాల భూ సమస్యలకు సంబంధించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులన్నింటినీ సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్ కు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, మండలాల నుండి తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.




## యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా రాహుల్ గౌడ్ నియామకం

తుర్కపల్లి మండలం, జూన్ 21(ప్రజా జ్యోతి) : యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన కొకొండ రాహుల్ గౌడ్ ను నియమించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాహుల్గౌడ్ మాట్లాడుతూ తనను నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రథసారథి తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి, తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఖలీద్ భాయ్, మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంది శ్రవణ్ రెడ్డి, సంతోష్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు

## నూతన భవనాలలో ఏర్పాటు చేయాల్సిన పలు సౌకర్యాలు

### జిల్లా కలెక్టర్ సూచనలను పరిగణలో తీసుకుని ప్రస్తుత ప్రణాళికలో మార్పులు



నల్లగొండ జూన్ 21(ప్రజాజ్యోతి): ప్రస్తుత జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఉన్న జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ల గదులు, సమావేశ మందిరాలు ఇరుకుగా, చిన్నవిగా ఉన్నందున ప్రస్తుత కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలోనే అన్ని సౌకర్యాలతో విశాలమైన గదులు, సమావేశ మందిరాలతో భవనాల నిర్మాణానికి రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. ప్రస్తుత కలెక్టరేట్లో సిబ్బంది వసతి సైతం ఇరుకుగా ఉండడం వంటి వాటిని దృష్టిలో ఉంచుకుని అన్ని జిల్లాలలో నూతన కలెక్టరేట్ల నిర్మాణం, తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రస్తుత కలెక్టరేట్ ఆవరణలోనే కొత్త భవనాల నిర్మాణానికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు శు క్రవారం జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, ఆర్కిటెక్చర్ ఉషా రెడ్డి, అలాగే ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు కలెక్టరేట్ ఆవరణలో నూతన భవనాల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. నూతన భవనాల నిర్మాణంలో భాగంగా జిల్లా కలెక్టర్, ఆదనపు కలెక్టర్లు,అలాగే ఇతర జిల్లాలలో నిర్మించిన నూతన కలెక్టరేట్లలో మాదిరిగానే స్టేట్ చాంబర్ వంటి వాటి నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. నూతనంగా నిర్మించనున్న జిల్లా కలెక్టర్ ఛాంబర్,అదనపు కలెక్టర్ల చాంబర్లు, మొదటి అంతస్తులో మంత్రుల ఛాంబర్, అలాగే ఎక్కువ మందితో సమావేశం నిర్వహించే విధంగా మీటింగ్ హాల్, సిబ్బంది పని చేసుకునేందుకు గదుల వంటి వాటికి స్థలాన్ని పరిశీలించారు. ఇదివరకే రూపొందించిన ప్రణాళిక ఆధారంగా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి పలు సూచనలు చేశారు. నూతన భవనాలలో ఏర్పాటు చేయాల్సిన పలు సౌకర్యాలు, అవసరాలను జిల్లా కలెక్టర్ సూచన మేరకు కలెక్టరేట్ ఆవరణలో ఉన్న స్థలాన్ని అలాగే ఆర్డీవో కార్యాలయం పరిసర ప్రాంతాలలో పరిశీలించడం జరిగింది. జిల్లా కలెక్టర్ సూచనలను పరిగణలో తీసుకుని ప్రస్తుత ప్రణాళికలో మార్పులు చేసిన తర్వాత రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుమతి పొందిన తర్వాత వీటి నిర్మాణాన్ని చేపట్టనున్నారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తో పాటు, ఆర్కిటెక్చర్ ఉషా రెడ్డి, సీఈ రాజేశ్వర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ఈ ఈ యాకూబ్, డిప్యూటీ ఈ ఈ గణేష్ సర్వే ల్యాండ్ రికార్డ్. ఏ డి శ్రీనివాస్, ఆర్డీవో లావణ్య తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల వెలుగు నింపేదే ఉద్దీపన

**ఈ ఏడాది నుండి నకిరేకల్ పట్టణంలో ఉద్దీపన పాఠశాల ప్రారంభం**

**తల్లిదండ్రులు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**

**నకిరేకల్ ఎమ్మెల్యే, ఉద్దీపన ఫౌండేషన్ చైర్మన్ వేముల వీరేశం**



నల్లగొండ జూన్ 21(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని వాసవి కళాశాలలో ఈ ఎడాది నుండి ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నర్సరీ నుండి 05 వ తరగతి వరకు అందిచనున్న ఉచిత ఆంగ్ల విద్య బ్రొచర్ ను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అవిష్కరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసేందుకు కృషి చేస్తుంది..కరోనా తర్వాత ఉద్దీపన కొన్ని స్కూల్లకే పరిమితం ఐయ్యింది. ఈ సంవత్సరం నుండి నకిరేకల్ పట్టణంలో ఉద్దీపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజ్ఞాన్ విద్యమందిర్ పాఠశాల ద్వారా బోధన పూర్తిగా ఉచితంగా అందిస్తాము. వివి ఎం పాఠశాలల ద్వారా నర్సరి నుండా 05 తరగతి వరకు ఈ సంవత్సరం ఇంగ్లీషు మీడియంలో నడుపుతున్నాం. ఒక మంచి భోదన పద్ధతితో 10 సంవత్సరాల నుండి ఈ నియోజకవర్గంలో ఉద్దీపన నడుపుతున్నాం. వాసవి ఎడ్యుకేషనల్ సొసైటీ వారు నెలకు 1 రూపాయే నామ మాత్రపు రెంటుకు బిల్డింగ్ ని వాడుకోండని చెప్పారు. ఈ సంవత్సరం ఒక తరగతిలో 25 మంది చొప్పున ఆడ్మిషన్స్ తీసుకుంటాం. సోమవారం నుండి మా ఆడ్మిషన్స్ ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ బృందం, స్థానిక కౌన్సిలర్లు, ప్రజపతినిదులు తదితరులు పాల్గొన్నారు. అడ్మిషన్ల కోసం ఈ కింది నెంబర్ ను సంప్రదించండి :-917330712152

# రూ.2లక్షల రుణమాఫీకి కటాఫ్ తేదీ ప్రకటించిన -సీఎం రేవంత్ రెడ్డి

**నిడమనూరు మండలం రాజన్నగూడెంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంబరాలు**



నిడమనూరు,జూన్ 21(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మండలి రూ.2 లక్షల రైతు రుణమాఫీకి ఆమోదం తెలిపింది. ఈ క్రమంలోనే రూ. 2లక్షల రుణ మాఫీకి కటాఫ్ తేదీని నిర్ణయించింది. 2023 డిసెంబర్ 9కి ముందు రూ.రెండు లక్షల వరకు పంట రుణం తీసుకున్న వారికి రైతు రుణ మాఫీ చేయాలని కటాఫ్ డేట్ ఫిక్స్ చేసింది. ఏకకాలంలో పంట రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. కేబినెట్ భేటీ ముగిసిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి రుణమాఫీ విధివిధానాలను ప్రకటించనున్నారని తెలిపారు.ఆగష్టు 15వ తేదీ లోపు రూ.రెండులక్షల రుణమాఫీ చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు ఛాలెంజ్ చేసిన నేపథ్యంలో.. జూలై చివరి వారం నుంచి రుణమాఫీ ప్రాసెస్ మొదలుపెట్టి.. ఆగష్టు 15 నాటికి పూర్తి స్థాయిలో చేసేలా సర్కార్ ప్రణాళికలు తయారు చేసినట్లు సమాచారం. ఇందుకోసం రాష్ట్ర ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ నిధులను కూడా సమీకరిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తెలంగాణలో అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినట్లుగా రూ.2 లక్షలు రుణమాఫీ అమలుకు కసరత్తు మొదలుపెట్టింది. ఈసందర్భంగా "వ్యవసాయాన్ని పండుగ చేయడం కాంగ్రెస్ పార్టీ విధానం. కాంగ్రెస్ మాట ఇస్తే వెనకడుగు వేయదు. పార్టీకి నష్టమని తెలిసిన సోనియా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది. సోనియా గాంధీ మాట ఇస్తే శిలాశాసనమే..అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి మాట్లాడుతు

2022 మే 6న జరిగిన వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ హామీ ఇచ్చారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని అమలు చేయాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. గత ప్రభుత్వం 2014, 2018లో రుణమాఫీ చేసింది. రెండు టర్మ్‌ల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం మొత్తం రూ.28 వేల కోట్లు రుణమాఫీ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం.. 2018 డిసెంబర్ 12 నుండి 2023 డిసెంబర్ 9 మధ్య తీసుకున్న రుణాలను మాఫీ చేస్తోంది. రుణమాఫీ కోసం రూ.31 వేల కోట్లు అవసరం అవుతాయని అంచనా. ఏక కాలంలో రూ.2 లక్షలు మాఫీ చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.ఈసందర్భంగా నల్లగొండ జిల్లా నిడమానూరు మండలంలోని రాజన్నగూడెం గ్రామంలో శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యదుళ్ల నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక, తాజా,మాజీ సర్పంచ్ ముంగిజ్యోతి శివమారయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ యదుళ్ల నర్సిరెడ్డి ,ఉప సర్పంచ్ బత్తుల నరేందర్, పాలకవర్గ సభ్యులు కాట్నం జ్యోతి కొండలు , దేవిరెడ్డి పూలమ్మ, షేక్ చాంద్ పాషా, సుంకరబోయిన వెంకన్న, పాకమట్టమ్మ, బొల్లంపార్వతమ్మ,కో-ఆప్షన్ మెంబర్ లు ఎదుళ్ల సోమిరెడ్డి, పాలెం యాదయ్య,రవి, వెనిగండ్ల పిఏసిఎస్ డైరెక్టర్ మజ్జిగపు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల అశోక్ ,కాట్నం రవి, దేవిరెడ్డి నాగిరెడ్డి, జంగిలి నర్సయ్య, మండలి నాగేందర్, సూరయ్య, జగన్నాధం, సైదులు,జాని పాష , సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.





# చిరుమర్తి లింగయ్య చెప్పే అబద్ధాలు ప్రజలు నమ్మరు

**కెసిఆర్ ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదు**

**మాజీ ఎమ్మెల్యేవ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులుఉషయ్య**



నార్కట్ పల్లి జూన్ 21(ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి పలువురు నాయకులు చిరుమర్తి లింగయ్య చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను 100% అమలు చేస్తుందని వారు తెలిపారు. చిరుమర్తి లింగయ్య కాంగ్రెస్ పార్టీ చౌకబారువ్యాఖ్యలు చేస్తున్నారని వారు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని ఆయనను ప్రశ్నించారు. దళిత ముఖ్యమంత్రి దళితులకు మూడు ఎకరాల భూమి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, బ్రాహ్మణవెల్లముల ప్రాజెక్టు, పిల్లాయి పల్లి కాలువ, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఎందుకు రాలేదో చెప్పాలని వాడి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తికాలేని 10 సంవత్సరాలలో మీరు ఏమి చేశారు ప్రజలకు చెప్పాలని వారు ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తగిన పూన పాఠం చెప్పిన పద్ధతి మార్చుకోవడం లేదని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ మీద మాట్లాడే నైతిక హక్కు చిరుమర్తి లింగాకులేదని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్ష తోటే చిరుమర్తి లింగయ్య ఎమ్మెల్యే అయ్యాడని ఆ సంగతి మరీ మరీ మర్చిపోవద్దు అని వారు హెచ్చరించరు.

# బండపాలెం లో ఆలయ భూములు వేలం

**ఈ ఏడాది 3 లక్షల 35 వేలకు పెరిగిన వేలం**

కోదాడ టౌన్ జూన్ 21 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణ పరిధిలోని బండ పాలెం శ్రీ దేవల్ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూములకు శుక్రవారం ఎండోమెంట్ అధికారులు వేలం నిర్వహించారు. ఈ వేలంలో బండపాలెం తో పాటు తమ్మర కు చెందిన రైతులు పాల్గొన్నారు. 26 ఎకరాలకు గాను గత ఏడాది ఏడు లక్షల 40 వేలకు వేలం పాడగా ఈ ఏడాది రూ. 10 లక్షల 75 వేలకు పెరిగింది. వేర్వేరు భూములకు ఐదుగురు రైతులు వేలంపాడి ఒక సంవత్సరం వ్యవసాయం చేసేందుకు భూములు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ రమేష్, ఈవో తుమ్మల వెంకట చలపతి, ఆలయ చైర్మన్ ముడుంబై వేణుగోపాల చార్యులు, కౌన్సిలర్ సామినేని నరేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు





## పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమంలో మాజీ మంత్రి

### రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి

పెన్ పహాడ్ జూన్ 21(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని సత్య గార్డెన్స్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ బాబు మనవడు,మనవరాలి నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు,సూర్యాపేట నియోజకవర్గ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణా రెడ్డి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగ రావు ,పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు, అర్థి కేశవులు, మాజీ జెడ్పిటిసి కోటేశ్వరరావు, ఎర్రం శెట్టి వెంకటేశ్వర్లు, ధారావత్ రవీందర్, మాజీ ఎంపీటీసీ రమేష్, వెంకటరెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పెన్ పహాడ్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



పెన్ పహాడ్ జూన్ 21(ప్రజా జ్యోతి): మండల కేంద్రం లో అంతర్జాతీయ యోగా దినోత్సవము సందర్భముగా పీ హెచ్‌సిపెన్ పహాడ్‌లో వైద్యాధికారి డా.స్రవంతి మాట్లాడుతూ యోగా చేయడము వలన మానవులలో మానసిక వికాసము, శారీర దారుఢ్యం ఆరోగ్యము బాగా వుంటుందని ఈ యోగా చేయూట వలన మానసిక ప్రశాంతత యోగ స్థితి చేరుకుని స్మితప్రగ్యులు గా ఏర్పడి ఒక ఆరోగ్య కరమయిన యోగ సమాజము ఏర్పడటంలో సహకరిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీ.శ్రే.లకుమారపు రత్నామాలను స్మరించుకుంటూ పాటల సీడీని విడుదల

### కవి, గాయకులకు చిరు సన్మానం చేస్తున్న.. కుటుంబ సభ్యులు

మునగాల జూన్ 21 (ప్రజా జ్యోతి): మునగాలజి మండల కేంద్రంలో గుండెపోటు తో మృతి చెందిన క్రీ, శ్రే, లకుమారపు రత్నామాలను స్మరించుకుంటూ నాలుగో నెల మాసం సందర్భంగా తన జ్ఞాపకాలు నెగరవేసుకుంటూ పాటల రూపంలో విడుదల చేశారు. అనంతరం కవి, గాయకులకు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె భర్త లకుమారపు వరప్రసాద్ మాట్లాడుతూ నా భార్య జ్ఞాపకార్థం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కవి, గాయకులు కుడుముల కొండలు, కుమారుడు కోడలు, కుమార్తెలు, అల్లులు, మనవాళ్ళు, మనవరాలు తదితరులు పాల్గొన్నారు.



# ధ్యానం మించిన ఔషధం లేదు

### ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస
### ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం
### గాంధీజీ పాఠశాల ఆవరణలో విద్యార్థుల ధ్యానం
### ధ్యానం చేసే ప్రదేశం గాంధీజీ పాఠశాల



నాంపల్లి,జూన్,21(ప్రజాజ్యోతి):ప్రపంచ యోగ దినోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా విద్యార్థులు యోగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీరమిడ్ ధ్యాన కేంద్రం సభ్యులు సత్తయ్య, ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ.. యోగాను మించిన ఔషధం లేదని, ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస అన్నారు. శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా ఉండేందుకు యోగా చేయడం చాలా మంచిదని ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగా చేస్తే శక్తివంతంగా, ప్రశాంతంగా ఉండొచ్చన్నారు. యోగ సమయంలో ప్రకృతి సహజంగా జరుగుతున్న ఉచ్ఛ్వాస నిశ్వాసాలనే ఏకధారగా గమనిస్తూ ఉండాలని,ఏ దేవతా రూపాన్ని, ఏ గురు రూపాన్ని ప్రత్యేకంగా ఊహించుకోరాదని, యోగా చేయడంలో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. యోగ మధ్యమధ్యలో అనేకానేక ఆలోచనలు వస్తున్నా వాటిని ఎప్పటికప్పుడు కట్ చేస్తూ మళ్ళీ మళ్ళీ శ్వాస మీదే ధ్యాస మరల్చుతూ ఉంటే క్రమక్రమంగా ఆలోచన రహిత స్థితి కలుగుతుందని, ఈ స్థితిలో కలిగే అనేకానేక శారీరక , నాడీ మండల ఆత్మ అనుభవాలను ఉత్సాహంగా గమనిస్తూ ఉండాలి. ఇదే బుద్ధ ప్రబోధిత ఆనాపానసతి ధ్యానమని అన్నారు. ప్రతిరోజు ధ్యానసాధన వల్ల సంపూర్ణ ఆరోగ్యం మానసిక ప్రశాంతత బుద్ధి కుశలత పరిస్థితుల పట్ల అవగాహన పెరిగి బయలు తొలగి ఆనందం సిద్ధిస్తుందని అన్నారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి అభివృద్ధి చెందుతాయని, అనవసరమైన ఆందోళనలు వ్యర్థమైన ఆలోచనలు తగ్గుతాయి .మానసిక ఒత్తిడి నుండి ప్రశాంతత లభిస్తుందని ఆత్మవిశ్వాసం ధైర్యం పెరిగి జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను లాభనష్టాలను సమ శుద్ధితో స్వీకరించగలుగుతారని, అన్ని పనులను మంచి నైపుణ్యంతో సమర్థవంతంగా చేయగలుగుతారని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు యోగా పిరమిడ్ గురువులు, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు పోలీస్ స్టేషన్‌లను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

### క్రైం రేటు తగ్గించి, భాధితులకు సత్వర న్యాయం జరిగేలా కృషి చేయాలంటూ దిశానిర్దేశం



మిర్యాలగూడ, జూన్ 21,( ప్రజా జ్యోతి ): క్రైమ్ రేట్ తగ్గించి, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా స్టేషన్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశించారు.ఇటీవల బదిలీపై జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని మాడుగుల పల్లి, వేములపల్లి, మిర్యాలగూడ పట్టణంలోని వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాయ పోలీస్ స్టేషన్లను పరిధిలో జరిగే నేరాల వివరాలను తెలుసుకున్నారు. స్టేషన్లో సిబ్బంది వివరాలు, నమోదైన కేసుల వివరాలు వాటి స్థితిగతుల పై రికార్డులు తనిఖీ చేశారు. నేరాల నియంత్రణకు ఆయా పోలీస్ స్టేషన్లలో సరిపడా సిబ్బంది ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్లో సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని, పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలపై, దొంగతనాలు, అక్రమ దందాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్టేషన్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు, వన్ టౌన్, టూ టౌన్, రూరల్ ఇన్స్పెక్టర్లు పి. నాగార్జున,సుధాకర్,వీరబాబు,ఎస్సైలు శ్రీనునాయక్, కృష్ణయ్య, రాంబాబు, శోభన్ బాబు, డి. విజయ్ కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## రెవిన్యూ డివిజన్లకు సబ్ కలెక్టర్ హోదా పెంచడం హర్షనీయం

### డివిజన్ లకు సబ్ కలెక్టర్ హోదాతో ప్రజా పాలను ప్రజలకు మరింత దగ్గర చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
### యేకుల సురేష్





కొండమల్లేపల్లి, జూన్ 21, ప్రజా జ్యోతి: దేవరకొండ డివిజన్ కు సబ్ కలెక్టర్ హోదా కల్పించేందుకు కృషిచేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ కు ప్రజలతరుపున కృతజ్ఞతలు.నల్గొండ జిల్లాలోని దేవరకొండ, మిర్యాలగూడెం రెవిన్యూ డివిజన్లుగా కొనసాగుతున్న వాటిని రాష్ట్ర ప్రభుత్వం వీటికి సబ్ కలెక్టర్ హోదా పెంచుతూ ఉత్తర్వులు ఇవ్వడం పై కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన దృష్ట్యా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% పరిపాలనను ప్రజలకు దగ్గర చేసి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు రాష్ట్రంలో 15 రెవెన్యూ డివిజన్లకు కలెక్టర్ల హోదా కల్పించి ఉత్తర్వులు జారీ చేసి ప్రజలకు త్వరితగతిన ప్రభుత్వం పరంగా మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేసిందన్నారు. నల్గొండ జిల్లాలో మిర్యాలగూడ, దేవరకొండ డివిజన్లో సబ్ కలెక్టర్ హోదా కల్పించడం శుభ పరిణామం అన్నారు. అదేవిధంగా దేవరకొండ డివిజన్ జిల్లా కేంద్రంకు సుమారు 100 కిలోమీటర్లు దూరం నుండి ప్రజలు వారి సమస్యలు జిల్లా కేంద్రం వెళ్లి చెప్పలేని పరిస్థితి నెలకొనిఉంది అన్నారు. ఇప్పుడు దేవరకొండకు కల్పించినటువంటి సబ్ కలెక్టర్ ద్వారా ఇక డివిజన్ పరిధిలోని ప్రజలు దేవరకొండ లోనే వారి సమస్యలు త్వరితగతిన పరిష్కరించుకోనేందుకు వీలు కల్పించడం జరిగిందన్నారు. దేవరకొండకు ఇట్టి హోదా కల్పించేందుకు కృషి చేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను బాధితులకు అప్పగించిన ఎస్ఐ రామ్మూర్తి

కొండ మల్లేపల్లి జూన్ 21 ప్రజా జ్యోతి: పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను బాధితులకు అప్పగించిన కొండ మల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి. గోపాల్, మూడవత్ చిన్న, శంకర్ ప్రసాద్ మల్లేపల్లి లో తమ సెల్ ఫోన్ లను పోగొట్టుకున్నరు. వారు పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా వారి సెల్ ఫోన్ వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్య కొత్తగా తీసుకువచ్చిన సీఈఐఆర్ అనే యాప్ లో నమోదు చేసి అట్టి సెల్ ఫోన్ లను దొరికిన వారి వద్ద నుండి రికవరీ చేసి బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామ్మూర్తి మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోను ను పోగొట్టుకున్న, దొంగతనానికి గురైన వారు ఫోన్ వివరాలను సీఐఈఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోగలరని సూచించారు. అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్ అనుమానిత వస్తువులు లేదా ఇతర విలువైన వస్తువులు దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలి అంతేగాని అటువంటి వస్తువులను తమ దగ్గర ఉంచుకోవడం నేరమని వారు తెలిపారు.



# టీయూడబ్ల్యుజే (ఐజేయూ)తోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం

## మునగాల మండల కార్యదర్శి దామెర రవి

మునగాల జూన్ 21 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల విషయంలో టీయూడబ్ల్యుజే (ఐజేయూ) కీలక పాత్ర పోషిస్తుందని మునగాల మండల టీయూడబ్ల్యుజే (ఐజేయూ) మండల కార్యదర్శి దామెర రవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో జరిగిన టీయూడబ్ల్యుజే (ఐజేయు) రాష్ట్ర తృతీయ మహాసభలకు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని జర్నలిస్ట్ సమస్యల



పరిష్కారానికి త్వరలోనే కొత్త పాలసీని తీసుకు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి కృషితో జర్నలిస్ట్ ల అక్రెడిటేషన్ కార్డులు మరో మూడు నెలలు పొడిగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జర్నలిస్ట్ సమస్యలకై నిరంతరం పోరాటం చేస్తున్న టీయుడబ్ల్యూజే (ఐజెయు) రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్ కి కృతజ్ఞతలు తెలిపారు. నిత్యం జర్నిస్టుల సమస్యలకు పోరాటం చేస్తున్న టియుడబ్ల్యూజే (ఐజెయు) లో చేరి జర్నలిస్ట్ సమస్యలు పరిష్కారం అవుతుందని అన్నారు.

# స్వయం సహాయక సంఘాల ఆర్థిక బలోపేతానికి అధిక ప్రాధాన్యత

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.


సూర్యాపేట కలెక్టరేట్,జూన్ 21(ప్రజాజ్యోతి):జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా జిల్లాలో చేపట్టే పనులు,పథకాలు ప్రజల భాగస్వామ్యంతో జరగాలని అలాగే స్వయం సహాయక సంఘాల ఆర్థిక బలోపేతానికి అధికారులు,సిబ్బంది నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు.శు క్రవారం గ్రామీణాభివృద్ధి శాఖ,వ్యవసాయ శాఖ,జిల్లా పంచాయతీ శాఖ ద్వారా చేపట్టిన పనులు,పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిఆర్డిఏ కార్యాలయ పరిధిలో పనిచేయుచున్న మండల,గ్రామ స్థాయి సిబ్బంది పనులపై నిబద్ధతతో పనిచేయాలని అన్నారు.ఈజిఎస్ (ఈ జి ఎస్) విభాగానికి సంబందించి అర్హత గల ప్రతి ఒక్కరికీ జాబ్ కార్డు అందించి 100% పనిదినాలు కల్పించి జిల్లాను ప్రగతి నివేదికను పెంచవలసినదిగా సూచించారు. మహిళా శక్తి లో ఉన్న అన్ని అంశాలకు సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేయవలసిందిగా డిఆర్డిఓ ను కలెక్టర్ ఆదేశించారు.ఎంటర్ప్రైజెస్,స్కూల్ యూనిఫామ్ మీసేవ కేంద్రాలు మొదలు అంశాలపై సంబంధిత జిల్లా అధికారులకు యాక్షన్ ప్లాన్ తయారు చేయవలసిందిగా ఆదేశించారు.ఫామ్ విభాగంలో ప్రతి గ్రామ పంచాయితీ పరిధిలో 5 యూనిట్ల చొప్పున గుర్తించాలని,పనుల నివేదికలను ఎప్పటికప్పుడు అందించాలని సూచించారు.యూనిట్ల కు సంబంధించిన లేబర్ పేమెంట్ అప్రెంట్ (ఏ ఎస్ ఎస్ ఈ టి) జనరేషన్ నివేదికను సమర్పించాలని పేర్కొన్నారు.అదేవిధంగా జల శక్తి



అభియాన్ కార్యక్రమం ద్వారా జల వనరులను జియో ట్యాగు ద్వారా గుర్తించాలని అన్నారు.ప్లాంటేషన్ సబంధించి మండల,గ్రామ స్థాయిలో పూర్తి స్థాయి నివేదికను అందచేయాలని అన్నారు.అలాగే హైద్రాబాద్ మరియు విజవాడ హైవే లలో రోడ్డు మధ్య లో విస్తరింపచేసి పెంచుకున్న మొక్కల యొక్క వివరాలను (బ్రతికి వున్న చని పోయిన మొక్కల వివరాలను) నివేదికను తయారు చేసి చనిపోయిన మొక్కల స్థానం కొత్త మొక్కలను నాటించి కాలుష్య రహిత వాతావరణాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.గ్రామాలలో వివిధ రకాల మొక్కలను నాటించాలని (రవి, మర్రి, చింత, ఉసిరి, మునగ, వేప,కానుయాగ వృక్షాలను పెంచాలను)తెలిపారు.సెర్ప్ విభాగం లోని నాన్ ఫామ్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రెండు జతలలో ఒక్క జత దుస్తులను కుటించి పంపిణీ చేయడం జరిగినదని అలాగే కుట్టు మిషన్స్ మరియు కటింగ్ మిషన్ తెప్పించడం జరిగినదని తెలిపారు.స్త్రీనిధికి సంబంధించి లోన్ మంజూరీ చేసే క్రమంలో డాక్యుమెంటేషన్ ఖచ్చితం చేయాని అలాగే అట్టి డాక్యుమెంటేషన్ లో యూనిట్ సంబంధించి ఖచ్చితంగా వుండాలని పేర్కొన్నారు.పశు సమర్ధక శాఖ ద్వారా యూనిట్ల గుర్తించి అట్టి మదర్ యూనిట్లను పాలిచ్చే జంతువులు (బర్రెలు,ఆవులను) ఇప్పించాలని తెలిపారు.అదేవిదంగా మత్స్య శాఖ ద్వారా కేటాయించి. వారికి రూ.1000000/- మంజూరీ చేసి,ఎస్ హెచ్ జి ద్వారా నిర్వహించాలని అలాగే ఏ పి ఎం,సి సి లు ద్వారా మహిళా సంఘాలకు అవగాహన కల్పించవలసినది గా సూచించారు.మీ సేవా కేంద్రాలను నిర్వహించడానికి సరియిన మార్గదర్శకాలను తయారు చేసుకోవాలని సూచించారు.మీ సేవా కేంద్రాలను నిర్వహించుటకు మొదటగా మహిళా సంఘాలకు ప్రాధాన్య ఇవ్వాలని అన్నారు.సోలార్ యూనిట్లు,కాంటీన్లు నిర్వహణ ఒక్క పి పి టి తయారు చేసి అట్టి సెంటర్ల నిర్వహణకు స్థలాలను గుర్తించి పంపాలని అలాగే సెంటర్లను జనావాసల గల ప్రదేశాలలో(కూలీల వుండే అడ్డాలు,హాస్పటళ్ళు,బస్టాండ్ లలో,రైల్వే స్టేషన్ల ను) పెట్టాలని సూచించారు.

## వెచ్చ సందీప్ ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు

పాలక వీడు, జూన్ 21(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా. హుజూర్ నగర్ నియోజకవర్గం పాలకీడు మండల బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెచ్చ సందీప్ కు మార్ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ కుమా ర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య నాగరాజు, ఎంపీటీసీ విజయ వెంకట్ , బీసీ సెల్ అధ్యక్షుడు పేరూరు నాగయ్య, మండల ఎన్ఎస్యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ అంబ టి రాజేష్ నాయుడు , కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రేమ్ కుమార్, సాంబయ్య, జెసిబి సైదా, బాణావత్ సైదా, పేరూరు వెంకన్న రామకృష్ణ, షేక్ సాయి, జగదీష్, మధు, పేరూరు సాయి, చంటి, రాము, నజీర్ బాయ్, తదితరులు పాల్గొన్నారు.



# పలు రైస్ మిల్లులపై పిసిబి అధికారుల విస్తృత తనిఖీలు







మిర్యాలగూడ, జూన్ 21,( ప్రజా జ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా రైస్ మిల్లులు కాలుష్యం వెదజల్లుతున్నాయంటూ అందిన ఫిర్యాదుల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో శుక్రవారం మిర్యాలగూడ పరిధిలోని పలు రైస్ మిల్లుల్లో కాలుష్య నియంత్రణ మండలి అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ సైంటిస్టులు డాక్టర్ పురుషోత్తం రెడ్డి, డాక్టర్ రామకృష్ణ, ఇంజనీర్లు శంకర్ బాబు, సజీనా బేగంల ఆధ్వర్యంలో నాలుగు బృందాలుగా ఏర్పడి మిర్యాలగూడ సమీపంలోని యాద్గార్ పల్లి శివారులో ఉన్న 22 రైస్ మిల్లులలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా రైస్ మిల్లుల నిర్మాణం చేపట్టారని, విపరీతంగా కాలుష్యం వెదజల్లుతున్నాయం టూ గ్రామానికి చెందిన గువ్వల సైదులు గతంలో మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి నివేదిక అందజేయాలంటూ జిల్లా కలెక్టర్, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారులను మానవ హక్కుల కమిషన్ ఆదేశించడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ఆయా మిల్లులు కాలుష్య నివారణ కోసం చేపట్టిన నిర్మాణాలు, తీసుకుంటున్న చర్యలపై క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. గుర్తించిన అంశాలను నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు, మానవ హక్కుల కమిషన్ కు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుడు గువ్వల సైదులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఇవ్వవలసిన అనుమతుల కంటే ఎక్కువగా మిల్లులకు అనుమతులు ఇవ్వడంతో విచ్చలవిడిగా వాయు,జల కాలుష్యం అవుతుందని అన్నారు. ఈ విషయంపై ఎన్నిసార్లు మిల్లు యాజమాన్యాలకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో మానవ హక్కుల కమిషన్ను ఆశ్రయించినట్లు తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిన అంశాలను ఉన్నతాధికారులకు ఇవ్వకుండా ఏమైనా అవకతవకలకు పాల్పడితే తిరిగి మరల కంప్లైంట్ చేస్తానని అన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ అందజేయాలి

## సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ



మునగాల జూన్ 21 (ప్రజా జ్యోతి): ర్హులైన ప్రతి ఒక్కరికి ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని మునగాల మండలానికి చెందిన సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల ముందు తాము అధికారంలోకి రాగానే ఇచ్చిన ప్రతి హామీ డిసెంబర్ 9వ తారీకు నుండే అమలు చేస్తామని, ఆరు గ్యారెంటీల హామీలతో ప్రజలను నవ్వించి అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ 7 నెలలు గడుస్తున్న పూర్తిస్థాయిలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పరిపాలన మీద దృష్టి పక్కకు పెట్టి రాజకీయాల మీద దృష్టి పెట్టి ప్రతిపక్ష నాయకుల మీద ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేరికలను ప్రోత్సహించే పనిలో ఉండడం చాలా బాధాకరమైన విషయమని సత్యనారాయణ అన్నారు. వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని ఆయన అన్నారు. అలాగే వృద్ధులకు వితంతువులకు 4000 పెన్షన్, వికలాంగులకు 6000 పెన్షన్ అమలు చేయాలని అర్హులైన ప్రతి మహిళకు 2500 రూపాయల పథకం వెంటనే వర్తింపజేయాలని అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కళ్యాణ్ లక్ష్మీ పథకం కింద అందిస్తామన్న నగదుతో పాటు బంగారాన్ని కూడా వెంటనే అందించాలని ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం

తిరుమలగిరి జూన్ 21 (ప్రజా జ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తిరుమలగిరి, ఫాతిమా హైస్కూలు ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య



మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి రోజు ప్రతి ఒక్కరూ ఉదయం,సాయంత్రం వేళల్లో ముప్పై నిమిషాల పాటు యోగా చేసినట్లైతే ఆరోగ్యం తో పాటు, ఆయుష్ ప్రమాణాన్ని పెంచుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, డాక్టర్ పద్మావతి,%జు%ా% మాలోతు బిచ్చునాయక్, సూపర్ వైజర్ స్వరూప కుమారి, పల్లె దవాఖానా డాక్టర్లు, అరోగ్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు





## గ్రామపంచాయతీలను నిరంతరం తనిఖీలు చేపట్టండి

**పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట కలెక్టరేట్,జూన్ 21 (ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే పనులు,కార్యక్రమాలు పారదర్శకంగా ప్రజలకు ఉపయోగ పడే విదంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో గల 475 జి.పిలను ప్రత్యేక అధికారులు,ఎంపీడీఓ లు,ఎం పి ఓ లు పర్యవేక్షణలో పాటు తనిఖీలు చేపట్టాలని సూచించారు.సీజనల్ వ్యాధుల పట్ల తీసుకుంటున్న జాగ్రత్తల పై ఆధికారులతో సమీక్షించారు.జి.పి లలో నిధుల కేటాయింపులు అలాగే తీర్మానాలు,కమిటీల వివరాలు చేపట్టిన పనుల వివరాలు అందచేయాలని ఆదేశించారు.అదేవిదంగా నూతన జి.పి భవనాలు,మరుగుదొడ్ల ఏర్పాట్లు,జి.పి.లలో సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు.వర్షాకాలం కావున గ్రామ పంచాయతీని శుభ్రంగా ఉండేలా చూడాలని బ్లీచింగ్,మలాథియన్ సిద్ధంగా ఉంచుకోవాలని జిపిలలోని ట్యాంకులలో బ్లీచింగ్ కలపాలని కలెక్టర్ తెలిపారు.అన్ని పంచాయతీలలోని వాటర్ ట్యాంకులను 1,11,21 తేదీలలో ట్యాంకులను శుభ్రపరచాలని కలెక్టర్ పేర్కొన్నారు.వర్షాలు పడినప్పుడు నీటి నిలువలు ఉండే చోట వాటిని మరంతో నింపాలని కలెక్టర్ తెలిపారు.గ్రామాలలోని సైడ్ కాలువలు చివరన ఇంకుడు గుంటల ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు .గ్రామాలలో ఇంకుడుగుంట లను ప్రోత్సహించాలని తెలిపారు.అదేవిదంగా జి.పి.లలో చేపట్టిన పనులకు సంబంధించి రికార్డ్స్ అందుబాటులో ఉండాలని అలాగే పనుల చెల్లిపులకు సంబంధించి ఎం.బి బుక్స్ తప్పక రాయాలని సూచించారు.ముఖ్యంగా జి.పి. లో నర్సరీల వివరాలను అడిగి తెలుసుకున్నారు.



## ఘనంగా ఏరువాక పౌర్ణమి

చింతలపాలెం జూన్ 21 (ప్రజా జ్యోతి) :- మండల కేంద్రంలో ఏరువాక పౌర్ణమిని శుక్రవారం రైతులు ఆనందోత్సవాల నడుమ ఘనంగా జరుపుకొన్నారు. అంగరంగ వైభవంగా వేడుకను నిర్వహించుకునేందుకు రైతులు ఏర్పాటు చేసుకున్నారు. రైతులు పశువులను, ట్రాక్టర్లను శుభ్రంగా కడిగి వాటిని అందంగా అలంకరించి పూజలు చేశారు. సాయంత్రం పశువులను, ట్రాక్టర్ల ను గ్రామాల్లో ఊరేగించి దేవాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. కాడెద్దులను ప్రత్యేకంగా అలంకరించి గ్రామ వీధుల్లో ఊరేగించారు. ఊరేగింపులో రైతులు కాడెద్దుల ముందు చిందులు వేస్తూ ఆనందోత్సవాల నడుమ పండుగను చేసుకున్నారు. గ్రామదేవతలకు నైవేద్యాలతో పూజలు నిర్వహించారు. వర్షాలు విస్తారంగా కురిసి పంటలు బాగా పండి అధిక దిగుబడి అందేలా వరాన్ని ప్రసాదించాలని రైతులు భగవంతుడిని వేడుకొన్నారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఎస్సై సైదిరెడ్డి, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# మండల స్థాయిలో ప్రజావాణి

**ప్రతి సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ**

కొండ మల్లేపల్లి జూన్ 21 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల పరిధిలోని ప్రజలందరూ తేది 24.06.2024 నుండి ప్రతీ సోమవారం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమము నిర్వహించటం జరుగుతుంది. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉదయం గం.10: 30.ని. నుండి మధ్యాహ్నం గం.2:00ల వరకు మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరం లో నిర్వహించబడును. వివిధ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజల నుండి స్వీకరించటం జరుగుతుంది. మరల మధ్యాహ్నం గం.3:00 గంటల నుండి సాయంత్రం గం.4:30.ని వరకు వచ్చిన ఫిర్యాదులపై పరిశీలన చేయబడుతుంది. ప్రజావాణి కార్యక్రమంలో విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, ఉపాధి హామీ, రెవెన్యూ మరియు వివిధ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించటం జరుగుతుంది. ప్రజావాణి కార్యక్రమమునకు వివిధ శాఖల మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తప్పని సరిగా హాజరు కావాలి. కావున మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమమును మండలంలోని ప్రజలు సంబంధిత ఆధార పత్రములతో ఫిర్యాదులు చేసుకోవాలని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ రామ్ రెడ్డిఒక ప్రకటనలో తెలిపారు.




# మున్సిపల్ సాధారణ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**10 కోట్లతో మున్సిపల్ అభివృద్ధికి ఆమోదం**



తిరుమలగిరి జూన్ 21 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి పురపాలక సంఘ కార్యాలయం లో మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూర్య రాములు అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సమావేశ0లో శాసన సభ సభ్యులు మందుల సామెల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు టి .యు .ఎఫ్ .ఐ. డి సి . రాబడిన 10 కోట్లు నిధులతో స్థానిక పట్టణంలో సిసి రోడ్లు ,డ్రైనేజీలు , మాలిపురం జంక్షన్ నుండి బుక్క లక్ష్మయ్య ఆయిల్ మిల్ వరకు సిసి రోడ్డు , డ్రైనేజ్ కేజీబీవీ స్కూల్ దగ్గర వరకు సిసి రోడ్డు డ్రైనేజ్ పలు అభివృద్ధి పనులు చేపట్టుటకు ఆమోదం తెలిపారు. మే 23 నుండి శానిటేషన్ సిబ్బందికి పెరిగిన వేతనం చెల్లించుటకు ఆమోది,0చారు. శానిటేషన్ సిబ్బందికి, నూనె, చెప్పులు, సబ్బులు, ఆప్రాన్, రెయిన్ కోట్ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ,. చనిపోయిన సిబ్బంది వారి స్థానంలో వారి కుటుంబములో ఏ ఒక్కరికైన ఉద్యోగ భద్రత కల్పించుటకు ఆమోద తెలిపినారు..పారిశుద్ధ్య నిర్వహణ దృష్ట్యా సెన్సెస్ జనాభా లెక్కల ప్రకారము అవసరమైన పారిశుద్ధ కార్మికులను నియమించుకొనుటకు ఆమోదం తెలిపినారు. రాబోవు వర్షాకాల దృష్ట్యా అన్ని వార్డులలో మట్టి మొరం పోయించుటకు సంబంధించిన పలు అంశాలను ఆమోదించినారు . ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి వైస్ చైర్మన్ కేసిడి సరళ యాదవ రెడ్డి పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు



# గంధ మల్ల చెరువు కట్ట మరమ్మత్తుల పనులు ప్రారంభం

తుర్కపల్లి మండలం, జూన్ 21(ప్రజా జ్యోతి) : తుర్కపల్లి మండలంలోని గంధమల్ల లో చెరువు కట్ట మరమ్మత్తుల పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో కట్ట మరమ్మత్తులు, ప్యాచ్ వర్క్ పనులు ప్రారంభించినట్లు, అందుకోసం మూడు లక్షల 50 వేల రూపాయల నిధులు మంజూరు అయినాయని, కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ఆరు గ్యారెంటీలు అతి త్వరలో అమలు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాంపతి, వర్క్ ఇన్స్పెక్టర్ రవికాంత్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు బొత్త రాములు , పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస, గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్, బోళ్ల నరసింహులు ఓబీసెల్ గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి తిరుపతి, కుంభం సత్తయ్య, సాప మహేష్, బొత్త దయానందు, ఆవుల కృష్ణ, ఉప్పరి బాలయ్య, సాగర్ల కిష్టయ్య ,సిరిగిరి నరసయ్య, జక్కుల బాలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



# యోగాతోనే ఆరోగ్యవంతమైన సమాజం

**మానసిక ప్రశాంతత, చక్కని ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు ప్రతినిత్యం ప్రాణాయామం, యోగాసనాలు చేయాలి**

**ప్రిన్సిపాల్ బొడిగె విజయ్ కుమార్**

చిట్యాల జూన్ 21(ప్రజాజ్యోతి): మానసిక ప్రశాంతత, చక్కని ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు ప్రతినిత్యం ప్రాణాయామం, యోగాసనాలు చేయాలని ప్రిన్సిపాల్ బొడిగె విజయ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో విద్యార్థులు యోగా ఆసనాలు, సూర్య నమస్కారాలతో పాటు విన్యాసాలు ప్రదర్శించారు. ఈ సంధర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ యోగా సాదన ద్వారా ఆరోగ్యవంతులుగా జీవనం సాగించవచ్చని శాస్త్రాలు సైతం చెబుతున్నాయని, సమాజంలో యోగా పట్ల ప్రజల్లో అవగాహన పెరిగిందన్నారు. ప్రతి సంవత్సరం జూన్ 21న దేశవ్యాప్తంగా ఉత్సాహంగా యోగా దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా యోగా ఆసనాలు చేయవచ్చని, మనిషిలో ఏకాగ్రతతో పాటు మానసిక ప్రశాంతత, ఆరోగ్యవంతమైన జీవనంతో పాటు వివిధ రకాల రుగ్మతలను కూడా దూరం చేయవచ్చని అన్నారు. శారీర ప్రక్రియతో పాటు శ్వాసక్రియకు ప్రాణాయామం ఎంతో అవసరమని, శరీరాన్ని అదుపులో ఉంచుకోవడానికి ప్రాణాయామం ఎంతోగానో ఉపయోగపడుతుందని అన్నారు. మనస్సును స్థిరపర్చుకొని ఇంద్రియాలను అదుపులో ఉంచుకునేందుకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, ఈరమల్ల లూసిక, రాజేశ్వరి, నరేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కరికులం,ఇంటర్నేషనల్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు

## ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్, సైదా నాయక్




మిర్యాలగూడ, జూన్ 21,( ప్రజా జ్యోతి ): ఇంటర్నేషనల్, సిబిఎస్ఇ,కరికులం పేర్లతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు మోసం చేస్తున్నాయని మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు కార్యదర్శులు జగన్, సైదా నాయక్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలో ఇష్టానుసారంగా కనీసం అనుమతులు లేకుండా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో విచ్చలవిడిగా పుట్టగొడుగుల పుట్టుక వస్తున్నాయని వారన్నారు. సీబీఎస్ఈ కరికులం, ఇంటర్నేషనల్ పేరుతో కనీసం అనుమతులు లేకుండా గాని హోల్డింగ్స్ పెడుతూ ప్రచారాలు చేస్తు, అడ్మిషన్లు చేస్తున్న కానీ విద్యాశాఖ అధికారి ఎందుకు స్పందించడం లేదని వారు ప్రశ్నించారు. తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్లు చేస్తున్న పరిస్థితి నెలకొంది. కనీసం పాఠశాలలో ఫైర్ సేఫ్టీ లేకుండా ప్రారంభిస్తున్న కాని విద్యాశాఖ అధికారులకు కనపడడం లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. కావున అనుమతి లేకుండా ప్రారంభించిన పాఠశాలపై చర్యలు తీసుకొని, పాఠశాల యాజమాన్యాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు. ప్రవేట్ పాఠశాలలో విద్యా హక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25% ఉచిత విద్య అందించాలన్నారు లేనియెడల భవిష్యత్తులో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, తరుణ్, సిపాయి, శివ, రమేష్ పాల్గొన్నారు.

# ఆలేరు ఎన్సీసి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

## యోగాలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు






ఆలేరు, జూన్21 (ప్రజాజ్యోతి):ఆలేరు పట్టణ కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ సి సి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సిసి అధికారి దూడల వెంకటేష్ మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దృఢంగా మార్చే యోగ ప్రతిఒక్కరి జీవితానికి ఎంతో అవసరమని, మనిషి శరీరం చేయగలిగే అత్యుత్తమ వ్యాయామాల్లో యోగా ప్రథమ స్థానాన్ని సంపాదించుకోవడమే కాకుండా, ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆదరణకు నోచుకుంటుందని, యోగ రోగ నిరోధక శక్తిని పెంచుతుందని, నరాల లోపల ఏదైనా అడ్డుపడితే వాటిని తొలగిస్తుందని, క్రమం తప్పకుండా యోగ చేయడం ద్వారా వృద్యాప్యంలో వచ్చే బోలు ఎముకల వ్యాధి, కీళ్ల నొప్పులకు దూరంగా ఉంచుతుందని, క్రమం తప్పకుండా యోగ చేయడం ద్వారా శరీరం అంతటా కూడా రక్తప్రసరణ బాగా జరిగి ప్రాణవాయువు కలిగిన రక్తం శరీరంలో అన్ని అవయవాలకు బాగా అంది, రక్తపోటు తగ్గుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎన్ సి సి కాడెట్లతో యోగాసనాలు, ధ్యానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు యోగేశ్వర్ రావు, ఉపాధ్యాయులు, సాంబశివ, హరనాథ్ రెడ్డి, నవీన్ కుమార్ , ఖాజా అలి, సత్యనారాయణ, మురళి, రవి, వేణు, లక్కమ్మ, స్వర్ణలత, కవిత, మేరీ స్వరూపరాణీ,మీరా, తిరుపతి, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి కార్యక్రమం విజయవంతం చేయాలి-ఎంపిడిజీ



మిర్యాలగూడ, జూన్ 21,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఈ నెల 24న ప్రజావాణి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని ఎంపీడీఓ ఎం. శేషగిరిశర్మ, నోడల్ ఆఫీసర్ డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ హాలులో జరిగిన మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శుల సమావేశంలో వారు మాట్లాడుతూ దరఖాస్తుదారులు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు దరఖాస్తులు సమర్పించాలన్నారు. దరఖాస్తుదారుడు వారి సమస్యను పరిష్కరించుటకు కావలసిన సర్టిఫికెట్లు జతపరిచి ఇవ్వాలన్నారు. ఉదాహరణకు ప్రజాపాలనలోని గృహజ్యోతి పథకంలో ఉచిత విద్యుత్తు లబ్ధి పొందుట కొరకు గతంలో ప్రజాపాలనలో సమర్పించిన దరఖాస్తు రసీదు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, చివరి నెలలో వచ్చిన కరెంటు మీటర్ రీడింగ్ బిల్లు మొదలగునవి దరఖాస్తు జతపరిచి సమర్పించాలన్నారు. మహాలక్ష్మి పథకంలో గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పొందుట కొరకు ప్రజా పాలనలో సమర్పించిన దరఖాస్తు రసీదు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, గ్యాస్ పుస్తకము జిరాక్స్, గ్యాస్ కస్టమర్ ఐడి, నిండు సిలిండర్ కొనుగోలు చేసినప్పుడు ఇచ్చే పేమెంటు బిల్లు జిరాక్స్ ప్రతులు సమర్పించాలన్నారు. అంగవైకల్యం/దివ్యాంగుల పెన్షన్ మంజూరు కొరకు సదరం సర్టిఫికెట్, వితంతు పించను మంజూరీ కొరకు భర్త మరణించిన ధృవపత్రం, గీత కార్మికుడు పెన్షన్ కొరకు గీత సహకార సంఘం సభ్యత్వం ఐడి నెంబర్, కల్లు గీత స్కీమ్ లో గీత కార్మికుడి నెంబరు, చేనేత కార్మికుడు పెన్షన్ కొరకు చేనేత కార్మిక సంఘం సభ్యత్వం ఐడి నెంబరు, వృద్ధాప్య పెన్షన్ కొరకు 57 సంవత్సరాల వయస్సు నిండిన వారు వయస్సు ధ్రువీకరణ కొరకు ఓటర్ ఐడి కార్డు లేదా జనన ధ్రువీకరణ పత్రము జిరాక్స్ ప్రతులు సమర్పించాలన్నారు. అన్ని పెన్షన్ల కొరకు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో మొదలగునవి జతపరిచి దరఖాస్తు సమర్పించాలన్నారు. ధరణి సమస్యల కొరకు ఆధార్ కార్డు, వ్యవసాయ భూమి పాసుపుస్తకం పాతది కొత్తది, పహానీలు, అమెండ్మెంట్, ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న పత్రం మొదలగునవి దరఖాస్తుకు జతపర్చాలన్నారు. ప్రజలకు వారి సమస్యలు సత్వర పరిష్కారం కోసం సమస్యకు కావలసిన సర్టిఫికెట్లు జతపర్చాలన్నారు.

సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సకాలంలో 10 గంటల వరకు సమావేశ మందిరానికి చేరుకోవాలని తెలిపారు.



# 50 కేజీల బియ్యం అందజేత

తిరుమలగిరి జూన్ 21 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామానికి చెందిన మాతంగి ఎల్లమ్మ గుండెపోటుతో మరణించన వార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము సోమన్న మన ప్రియతమ నాయకులు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలన్న ఆదేశానుసారం వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొమ్ము సోమన్న ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సువర్ణ సైదులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొమ్ము వీరేష్ కొమ్ము యాదగిరి కొమ్ము ఎల్లయ్య కొమ్ము సాంబయ్య కొమ్ము చిన్న వెంకన్న కొమ్ము రమేష్ మదర్ ఉప్పలయ్య పరుశరాములు భాస్కర్ వినోద్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ డీలర్‌గా ఎంపికైన నాంపల్లి స్వాతి

నాంపల్లి,జూన్,21(ప్రజాజ్యోతి):ఇటీవలే రాత పరీక్ష ద్వారా ఎంపికైన చండూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని 21మంది నూతన రేషన్ డీలర్లు ఎంపికైనారు. ఇందులో భాగంగా నాంపల్లి మండల కేంద్రానికి చెందిన నాంపల్లి స్వాతి రేషన్ 3వ రేషన్ షాప్ డీలర్ గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమె కి చండూర్ ఆర్డీవో సుబ్రహ్మణ్యం శుక్రవారం చండూర్ లో నియామక ప్రొసీడింగ్స్ అందజేశారు. సందర్భంగా ఆర్డీవో అభినందనలు తెలిపారు.



అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ నియమ, నిబ్బందులకు లోబడి రేషన్ డీలర్ నడపాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు.

# మానసిక ప్రశాంతత కోసం యోగ

## విద్యార్థులకు యోగా శిక్షణ

మిర్యాలగూడ, జూన్ 21, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ నియోజకవర్గం లోని రావులపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం విద్యార్థుల చేత యోగాసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య లక్ష్మణ నాయక్ మాట్లాడుతూ యోగా మానసిక ప్రశాంతతతో పాటు శారీరక శ్రమను కలిగిస్తూ జీర్ణ వ్యవస్థను శుద్ధి చేస్తూ సమాజంలో మంచి పౌరులుగా ఎదగడానికి శరీరం పరిపూర్ణంగా సహకరించినప్పుడే మనసు సహకరిస్తుందని దానికోసం యోగా చేయడం అనేది ఇప్పటి నుండే విద్యార్థులకు అలవాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, జగన్మోహన్, అమరేందర్ రెడ్డి, కృష్ణయ్య, శ్రీధర్ కుమార్, చైతన్య లత, నిర్మల, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

